

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**లోకేష్ ఆధ్వర్యంలో ఏపీకి వరదలా పెట్టుబడులు**

- రాష్ట్రానికి క్యూ కడుతున్న పారిశ్రామిక వేత్తలు
- నిరుద్యోగ రహిత ఆంధ్రప్రదేశే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు డూండి రాకేష్

9

# సంక్రాంతికి క్లీన్ రోడ్లు



- రోడ్ల మరమ్మతులకు రూ.860 కోట్లు
- డ్రోన్లతో రోడ్ల స్థితిగతుల అధ్యయనం
- రాష్ట్రానికి మంచి రోజులే కాదు, రోడ్లూ వస్తాయి
- ఐదేళ్లలో సిమెంట్ రోడ్డు లేని వీధి ఉండదు
- నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం
- రూ.76 వేల కోట్లతో ఎన్‌హెచ్ రోడ్ల పనులు
- రెండున్నర ఏళ్లలోగా పూర్తి చేయాలని లక్ష్యం..
- వచ్చే ఐదేళ్లలో 1.25 లక్షల కోట్లతో ఎన్‌హెచ్‌లు
- మూలపేట నుంచి కృష్ణపట్నం వరకు పోర్టుల నిర్మాణం
- ఉద్యోగ కల్పనకు ఎన్డీయే సర్కారు అధిక ప్రాధాన్యత
- బెల్ట్ షాపులు పెడితే బెల్ట్ తీస్తా
- ఆడబిడ్డలను విలాస వస్తువుగా చూస్తే ఖబడ్దార్
- పరవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు

3



## రెండురోజుల్లో సూపర్ ప్లాన్!

- రాష్ట్ర భవిష్యత్‌ను మార్చే ప్రణాళికను ఆవిష్కరిస్తా
- విశాఖకు ఉజ్వల భవిష్యత్తు ఉంది...
- మేజర్ ప్రాజెక్టులే.. గేమ్‌ఛేంజర్ అవుతాయి
- రతన్ టాటా హబ్ గా ఏపీ...
- మోడల్ గ్రోత్ హబ్‌గా ఉత్తరాంధ్రతో కూడిన విశాఖ
- కలెక్టరేట్లో వివిధ అంశాలపై సీఎం సమీక్ష

5

2



## ప్రజా కోర్టులో చర్చించాలి

- రుషికొండ దారుణంపై సీఎం చంద్రబాబు వ్యాఖ్య
- ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని పిలుపు
- ప్యాలెస్ భవనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి
- రుషికొండపై మీడియాతో మాట్లాడిన సీఎం

**మూడేళ్ల బాలిక హత్యాచార ఘటనపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి**

- నేడు బాధిత కుటుంబానికి పరామర్శ
- రూ. 10లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కు అందించనున్న మంత్రి

- వివరాలు 9లో..

**అబద్ధాల్లో అంబటిని మించిన వారుండరు**

- పోలవరం ఎత్తు తగ్గించినట్లు ఆధారాలు చూపండి?
- ఆరోపణలు నిరూపించే దమ్ముందా మీకు?
- జలవనరుల మంత్రి నిమ్మల ధ్వజం

- వివరాలు 9లో..

**తాపీమేస్త్రీలను మోసం చేసిన వల్లభనేని అనుచరులు**

- తప్పుడు డాక్యుమెంట్లతో పెన్నెళ్లి అనుచరుల భూ కబ్జా
- టీడీపీ సానుభూతిపరుల పింఛన్లు, రేషన్‌కార్డుల తొలగింపు
- ప్రజావినతుల కార్యక్రమంలో అర్జీదారుల నుంచి ఫిర్యాదులు

- వివరాలు 10లో..

పెట్టుబడులకు..

# ఏపీ అత్యంత అనుకూలం

- పరిశ్రమలకు అవసరమైన ఎకో సిస్టమ్ సిద్ధం!
- యువతకు భారీగా ఉద్యోగాలిచ్చే పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- నైపుణ్య శిక్షణ ద్వారా అందుబాటులో పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులు
- ఏపీకి వచ్చి అన్నీ పరిశీలించాకే నిర్ణయం తీసుకోండి
- న్యూయార్క్ పెట్టుబడిదారుల సమావేశంలో మంత్రి నారా లోకేష్
- ప్రముఖ పారిశ్రామికవేత్తను కలవడానికి కాలి నడకన వెళ్ళిన లోకేష్

6



## జైత్రయాత్రలా పెట్టుబడుల యాత్ర!

- మళ్లీ పట్టాలెక్కిన బ్రాండ్ ఏపీ
- లోకేష్ అమెరికా టూర్ గ్రాండ్ సక్సెస్!
- పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపిన యువ కెరటం

7లో



**ప్రభుత్వం చేస్తున్న మంచిపనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

- సీఎం చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమ పథకాల అమలు భేష్
- కూటమి నేతల సమష్టి కృషితోనే అఖండ విజయం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అదే స్ఫూర్తి చూపించాలి
- పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి పిలుపు
- జిల్లా కూటమి నేతల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి

- వివరాలు 5లో..

# ప్రజా కోర్టులో చర్చించాలి



- రుషికొండ దారుణంపై సీఎం చంద్రబాబు వ్యాఖ్య
- ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని పిలుపు
- ప్యాలెస్ భవనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి
- ఋషికొండపై మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు

విశాఖపట్నం (చైతన్య రథం): ఋషికొండపై తన స్వార్థం కోసం జగన్ మోహన్‌రెడ్డి నిర్మించిన విలాస వంతమైన భవనాలపై ప్రజా కోర్టులో చర్చ జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శనివారం ముఖ్యమంత్రి ఋషికొండ ప్యాలస్‌లో బ్లాకల వారిగా తిరిగి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంఘటనలు జరుగుతాయా? అని ఆశ్చర్యం కలుగు తుంది. నిజంగానే ఇలాంటివి సాధ్యమా అనిపించింది' అని సీఎం చంద్రబాబు అన్నారు. ఒక వ్యక్తి తన విలాసవంతమైన జీవితం కోసం స్వార్థంతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేసి ఇలాంటి కట్టడాలు చేస్తారా ఆశ్చర్యం కలిగిందన్నారు. గుండె చెదిరిపోయే నిజాలు ఇక్కడ కనిపించాయని అంటూ... ఇలాంటి నేరాలు చెయ్యడానికి చాలా గుండె ధైర్యం కావాలని చంద్రబాబు అన్నారు. ప్యాలస్ చూడడానికి తాను, మిత్రుడు పవన్ కళ్యాణ్, బిజెపి నాయకులు ప్రయత్నం చేసి వెళ్లలేకపోయామన్నారు. చాలా దేశాలు తిరిగాను కానీ పర్యావరణాన్ని విధ్వంసం చేసి ఒక ముఖ్యమంత్రి ఇలాంటి ప్యాలస్ కట్టడం ఎక్కడా చూడలేదని అన్నారు. నిజాం ప్యాలెస్ ఫలక్‌నుమా చూసినపుడు కలిగిన భావోద్వేగం కంటే.. ఈ ప్యాలస్ చూస్తే అశ్చర్యం, ఉద్వేగం కలిగాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర ఇరిగేషన్ కోసం రూ.400 కోట్లు ఖర్చు పెట్టలేదు కానీ, రూ.430 కోట్లతో ఈ ప్యాలెస్ కట్టాడ ని, ఒక రాజులా, చక్రవర్తిలా భవించాడని జగన్‌ను ఎద్దేవా చేశారు. 7 బ్లాక్‌లలో 13,548 చ.మీటర్లలో కట్టడమే కాకుండా చుట్టూ ఉన్న 18ఎకరాలను జపాన్ టెక్నాలజీతో కొండ చుట్టూ ప్రొటెక్షన్ కట్టించారన్నారు. పీఎం, ప్రెసిడెంట్‌ల విడిది కోసం కడుతున్నామని జగన్ సర్కారు ప్రచారం చేసుకోవడాన్ని ఎద్దేవా చేస్తూ.. రాష్ట్రపతి, ప్రధానులు సాధారణ అతిథి గృహాల్లోనే ఉన్నారు తప్ప.. ఇలాంటి పాలస్‌ను కట్టమని అడగలేదే? అని వైసీపీని దుయ్యబట్టారు.

స్నానాల టబ్‌కి రూ.36 లక్షలు, కమోడ్‌కు రూ.12 లక్షలు ఖర్చు చేశారని, 9.88 ఎకరాల్లో 7 బ్లాక్‌లతో విలాసవంతమైన ప్యాలస్‌ను పర్యావరణాన్ని విధ్వంసం చేసి నిర్మించడాన్ని ఏ ఒక్కరూ హర్షించరని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. పాలస్ సమూహం దేనికి ఉపయోగ పడుతుందో తెలియడం లేదన్నారు. దేశంలో అత్యంత అరుదైన ప్రదేశం.. దేనికీ పనికి రాకుండా భవంతులు కట్టేశారు. ఈ ప్రాంత సరిహద్దు ల్లోకి ఎవరిని రాకుండా కట్టడి చేసి, ఎన్జీటీ, హైకోర్టు, కేంద్ర ప్రభుత్వాలను మభ్యపెట్టి, అధికారులను భయపెట్టి, ప్రజల్ని మోసం చేసారని చంద్రబాబు ఆగ్రహించారు. కళింగ బ్లాక్‌లో 300 మందికి కాన్ఫరెన్స్ హాల్‌ను నిర్మించారని, అప్పట్లో ఉన్న రాజులకు కూడా ఇలాంటి ఆలోచనలు లేవన్నారు.

## 100kV సబ్ స్టేషన్,

200 టన్నుల సెంట్రల్ ఏసీ, ఎటు చూసినా సముద్రం కనపడే వ్యూతో నిర్మించారని, ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండడం భావ్యమా అనే అంశంపై చర్చ జరగాలన్నారు. కాపిటల్ నిర్మిస్తామని ప్రజల్ని మభ్య పెట్టి ప్రజా ధనాన్ని మంచినీళ్లు లా ఖర్చు చేసారని అన్నారు.

ఆంధ్ర ఎస్కోబా... జగన్ అని, ప్రజలపై గౌరవం ఉంటే వీటన్నిటికీ సమాధానం చెప్పాలని చంద్రబాబు నిలదీశారు. తాను సిద్ధాంతపరమైన, రాజకీయపరమైన పోరాటాలు చేసానేగానీ, దొంగలతోనూ పోరాటం చేయవలసి వస్తోందని జగన్ పాలన ముగిశాకే అర్థమైందన్నారు. అలాంటి బరితెగింపు ఏ ముఖ్యమంత్రీ చేయలేదని, ఈ ఆరాచకాలన్నింటినీ ప్రజల ముందు పెడతామని, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి బాల వీరంజనేయ స్వామి, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, మున్సిపల్ మంత్రి నారాయణ, ఎంపీలు భరత్, కలిశెట్టి అప్పలనాయుడు, శాసన సభ్యులు వంశీ కృష్ణ యాదవ్, గంట శ్రీనివాస రావు, కోండ్రు మురళి, పల్లా శ్రీనివాస్, రామకృష్ణ బాబు, పర్యాటకశాఖ సెక్రటరీ వినయ్‌చంద్, జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా కోర్టులో చర్చ జరగాలి

### రుషికొండ నిర్మాణాలపై సీఎం చంద్రబాబు ట్వీట్

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం విశాఖపట్నంలోని రుషికొండపై గత ప్రభుత్వం నిర్మించిన విలాసవంతమైన ప్యాలెస్‌ను ఆసాంతం పరిశీలించారు. బ్లాక్‌లవారీగా తిరిగి క్షుణ్ణంగా పరిశీంచారు. ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికపై పోస్టు పెడుతూ.. 'వందల కోట్ల ప్రజల సొమ్ము ఖర్చు చేసి గత పాలకులు నిర్మించిన రుషికొండ ప్యాలెస్‌ను పరిశీలించాను. ప్రజాధనం అంటే బాధ్యతలేని... ప్రజలంటే లెక్కలేని.... ప్రజాస్వామ్యం అంటే భయంలేని పాలకులు కట్టిన నిర్మాణాలను మీడియా, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించాను. ప్రభుత్వ సొమ్ము కోట్లు కుమ్మరించి వ్యక్తిగత విలాసాలకు కట్టిన ఆ భవనాలను రాష్ట్రం కోసం ఎలా ఉపయోగించుకోవాలో చర్చిస్తున్నాం. అందరి సూచనలు, సలహాలు తీసుకుని నిర్ణయం తీసుకుంటాం' అని పేర్కొన్నారు.

ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్
అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం
సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని,
విజనరీ లీడర్ మన చంద్రన్న




సామాజిక న్యాయం
జిల్లాకో మెడికల్ కాలేజీలకి శ్రీకారం
బడుగుల వైద్య విద్య సాకారం
1. చంద్రన్న హయాంలో 22 మెడికల్ కాలేజీల ఏర్పాటు
2. ఏపీలో మంగళగిరి ఎయిమ్స్, తిరుపతిలో స్విమ్స్, బర్డ్ ఆసుపత్రి, టాటా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు
3. 1150 పీహెచ్‌సీల ఆధునీకరణ - ట్రైబల్ ప్రాంతాలలో 24 గంటలు పనిచేసిన 153 పీహెచ్‌సీలు - ఉచితంగా 160 రకాల మందుల పంపిణీ
4. ఆదివాసీ ప్రాంతాల్లో ఫీడర్ అంబులెన్సుల ఏర్పాటు
5. ముషీరాబాద్ జైలును గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిగా నిర్మాణం



# సంక్రాంతికి క్లీన్ రోడ్లు

- రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు రూ.860 కోట్లు
- డ్రోన్లతో రోడ్ల స్థితిగతులను అధ్యయనం చేస్తాం
- రాష్ట్రానికి మంచి రోజులే కాదు, రోడ్లూ వస్తాయి
- ఐదేళ్లలో సిమెంట్ రోడ్డు లేని వీధి ఉండదు
- నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం
- రూ.76 వేల కోట్లతో ఎన్‌హెచ్ రోడ్ల పనులు
- రెండున్నర ఏళ్లలోగా పూర్తి చేయాలని లక్ష్యం..
- వచ్చే ఐదేళ్లలో 1.25 లక్షల కోట్లతో ఎన్‌హెచ్‌లు
- మూలపేట నుంచి కృష్ణపట్నం వరకు పోర్టుల నిర్మాణం
- ఉద్యోగ కల్పనకు ఎన్డీయే సర్కారు అధిక ప్రాధాన్యత
- బెల్ట్ షాపులు పెడితే బెల్ట్ తీస్తా
- ఆడబిడ్డలను విలాస వస్తువుగా చూస్తే ఖబడ్దార్
- పరవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అనకాపల్లి (చైతన్య రథం): రాష్ట్రంలోని రోడ్లను వచ్చే సంక్రాంతికి గుంతలులేని రహదారులుగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు స్పష్టం చేశారు. సంక్రాంతికి ఇతర ప్రాంతాల నుంచి రాష్ట్రానికి వచ్చేవారు తమ రాష్ట్రంలోని రోడ్లను చూసి గర్వపడేలా రోడ్లు ఉండాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు భవనాలశాఖ ఆధ్వర్యంలో రూ.860 కోట్లతో చేపట్టిన గుంతలు లేని రహదారులు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అనకాపల్లి జిల్లా పరవాడలో శనివారం శ్రీకారం చుట్టారు. వెన్నెలపాలెం జంక్షన్ వద్ద రోడ్డు మరమ్మత్తు పనుల శిలాఫలకం ఆవిష్కరించి తానే స్వయంగా యంత్రాన్ని ఆపరేట్ చేసి రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లు, మౌలిక వసతుల కల్పన కోసం కూటమి ప్రభుత్వం చేపట్టనున్న భవిష్యత్ కార్యాచరణను వివరించారు. సంక్రాంతి సమయంలో రోడ్లపైకి డ్రోన్లను పంపించి గుంతలను తనిఖీ చేయిస్తామని చెప్పారు. సకాలంలో రోడ్ల పనులను పూర్తి చేయని కాంట్రాక్టర్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. గత ఐదేళ్లలో రోడ్లను నిర్లక్ష్యం చేయడం వల్ల రాష్ట్రంలోని రోడ్లన్నీ నరకానికి రహదారులుగా తయారయ్యాయని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. వీటన్నిటికీ యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తిచేసి రెండు నెలల్లో గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దే బాధ్యత రోడ్లు భవనాల శాఖపై పెట్టామన్నారు. రోడ్లు నాగరికతకు చిహ్నామని.. రోడ్లు బాగుంటేనే పరిశ్రమలు రావడంతోపాటు అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు వచ్చాయని, మంచి రోడ్లు కూడా వస్తాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అది పరవాడ నుంచే ప్రారంభమైందన్నారు.

రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో అన్ని రోడ్ల అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో రూ.76 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయని, వీటిని రెండున్నరేళ్ల సమయంలో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. దీనికి అదనంగా మరో రూ.50 వేల కోట్లు ఖర్చుచేసి భోగాపురం- మూలపేట, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు, విజయవాడ ఈస్ట్ బైపాస్ వంటి రోడ్లను అభివృద్ధి చేయనున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. వచ్చే ఐదేళ్లలో మొత్తం రూ.1.25 లక్షల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం జరగబోతున్నట్టు వెల్లడించారు

దేశంలోనే అతిపెద్ద సముద్రతీరం రాష్ట్రానికి ఉందని,తద్వారా మూలపేట నుంచి కృష్ణపట్నం వరకు అనేక పోర్టులు వచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో రైల్వే రవాణా వ్యవస్థ అభివృద్ధికీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు సీఎం చంద్రబాబు ప్రకటించారు. కోల్‌కతా చెన్నై మధ్య నాలుగు లేన్ల రైలు మార్గం ఏర్పాటు కానుందని, దీనివల్ల ప్రయాణ సమయం ఆదా కావడంతోపాటు ఉత్పత్తుల రవాణా సులభతరమవుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అమరావతికి రైలు మార్గం నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవలే రూ.2500కోట్లతో ప్రాజెక్టు మంజూరు చేసినట్టు సీఎం చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా విశాఖకు రైల్వే జోన్ ఏర్పాటు కావలసి ఉందని, గత ఐదేళ్లలో రైల్వేజోన్‌కి అవసరమైన భూమిని కేటాయించడంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంగా ఆలస్యానికి కారణమైందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే 52ఎకరాల స్థలాన్ని ముడసరలోవ వద్ద కేటాయించడంతో త్వరలో రైల్వే జోన్‌కు శంకుస్థాపన జరుగుతుందన్నారు.

రాష్ట్రంలో యువతకు ఉద్యోగావకాశాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు అధికంగా ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలకు అధిక ప్రోత్సాహకాలిచ్చేలా పారిశ్రామికపాలసీ రూపొందించామన్నారు.మెగా డీఎస్సీద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయడంతోపాటు, ఇంటికో పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దేలా అవసరమైన కార్యాచరణ రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోను ఒక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయనున్నామని, తద్వారా యువతకు అధిక ఉపాధి అవకాశాలు కల్పించనునట్టు తెలిపారు. ఆయా గ్రామంలో లభించే వనరుల ఆధారంగానే చిన్నపాటి వ్యాపారాలు, పరిశ్రమలను ఏర్పాటు చేయించేలా చర్యలు చేపడతామన్నారు.

వచ్చే రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ఎడమ కాల్వ ద్వారా అనకాపల్లి జిల్లాకు నీటిని అందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. పోలవరం నీటిని అందించి అనకాపల్లిని కరవు,పేదరికం రహిత జిల్లాగా రూపొందిస్తామన్నారు అనకాపల్లి ప్రజలు నీతికి నిజాయితీకి మారుపేరు అని నిరూపించారని, మూడు రాజధానులు అనేపేరుతో మోసంచేయాలని చూసినా మూడు రాజధానులుమాకొద్దు అభివృద్ధి ముద్దు అంటూ తీర్పు ఇచ్చారని పేర్కొన్నారని చంద్రబాబు అన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల మనోభావాలకు సంబంధించిన ప్రాజెక్ట్ అంటూనే.. దీన్ని లాభాల బాటలోకి నడిపేలా అవసరమైన చర్యలు చేపట్టేందుకు కేంద్రంతో చర్చిస్తామన్నారు.

రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో గ్రామాల్లో పెద్దఎత్తున సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్డు లేని వీధి లేకుండా చేస్తామన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో 24 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను నిర్మించిన విషయాన్ని గుర్తు చేస్తూ వచ్చే ఐదేళ్లలో అన్ని రోడ్లను సిమెంట్ రోడ్లుగా మారుస్తామన్నారు.

త్వరలోనే డ్వాక్రా మహిళలకు డ్రోన్లు అందజేయనున్నామని, వాటిని వినియోగించి రైతుల పంట పొలాల్లో పురుగు మందులు చల్లేవిధంగా చర్యలు చేపడతామన్నారు. నాలెడ్జ్ ఎకానమీలో ఆడబిడ్డలే పైస్థానంలో ఉండేలా కార్యక్రమాలు చేపడతామన్నారు.

మహిళలు, ఆడబిడ్డలపై అకృత్యాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. మహిళను విలాస వస్తువుగా భావించే వారికి కఠిన దండన తప్పదని పేర్కొంటూ ఖబర్దార్ అన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి మహిళలపై అకృత్యాలను నిరోధించే విధంగా చర్యలు చేపడతామన్నారు.

మద్యం పాలసీ అమలు విషయంలో రాజీపడబోమని, ఎక్కడ బెల్ట్ షాపు పెట్టినా బెల్ట్ తీస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరదలు వంటి ప్రకృతి విపత్తుల సందర్భంగా డ్రోన్ టెక్నాలజీని వినియోగించే విధానానికి మన రాష్ట్రంలోనే శ్రీకారం చుట్టామన్నారు ఇటీవల విజయవాడ వరదల్లో బాధితులకు మందులు, నిత్యావసరాలు అందించేందుకు ప్రయోగాత్మకంగా డ్రోన్లను వినియోగించామని చంద్రబాబు వివరించారు. అలాగే, రాష్ట్రంలో గత ఐదేళ్లలో గాడితప్పిన వ్యవస్థలన్నింటినీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### సభలో నవ్వులు పూయించిన సీఎం

దీపం పథకంలో మహిళలకు ఉచితంగా వంట గ్యాస్ సిలిండర్‌లను అందించే కార్యక్రమం ద్వారా తాను కూడా టీ చేయడం నేర్చుకున్నానని చెబుతూ సభికులను నవ్వించారు. ఉద్యోగానికి వెళ్లివచ్చిన భార్యలకు మగవారు టీ చేసివ్వడం లాంటి చర్యలతో తమతో సమానంగా మహిళలను గౌరవించవచ్చన్నారు.

కార్యక్రమంలో రోడ్లు భవనాల మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్ అండ్ బి కాంట్రాక్టర్‌లకు చెల్లించాల్సివున్న రూ.1061 కోట్ల బకాయిలు చెల్లించడంతో పాటు, రోడ్ల మరమ్మతులకు రూ.860 కోట్లు మంజూరు చేయడం ద్వారా తమ శాఖ తలెత్తుకునేలా చేశారని చెప్పారు.

రోడ్లు భవనాలు శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి పై ప్రజంటేషన్ ఇస్తూ.. రాష్ట్రంలో 20 వేల కిలోమీటర్ల రహదారులు అధ్వాన్న స్థితికి చేరుకున్నాయని సీఎంకు వివరించారు. వెంటనే వివిధ పద్దులకింద రూ.860 కోట్లను రోడ్ల మరమ్మతు పనుల కోసం మంజూరు చేశారని చెప్పారు. రెండు నెలల్లో పనులు పూర్తిచేసి గుంతలు లేని రహదారులుగా రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు, బండారు సత్యనారాయణ మూర్తి, సుందరపు విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, అర్బన్ మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ పివిజి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రాధాన్యం

**'ఎక్స్'లో ట్వీట్ చేసిన సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): అనకాపల్లి జిల్లా పరవాడలో శనివారం రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.860 కోట్లతో చేపట్టిన గుంతలు లేని రహదారులు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన 'ఎక్స్' వేదికపై ఓ పోస్టు పెడుతూ.. 'మంచి రోజులు వచ్చాయి. ఇక మంచి రోడ్లూ వస్తాయి. రాష్ట్రవ్యాప్తంగా రూ.860 కోట్లతో రోడ్లను బాగుచేసే పనులు మొదలు పెట్టాం. ఇందులో భాగంగా నేడు అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం వెన్నెల పాలెంలో గుంతలు పూడ్చే కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్నాను. ప్రజల భద్రత, సౌకర్యం మాకు ముఖ్యం' అని పేర్కొన్నారు.

చైతన్యరథం





# ప్రజాకోర్టే నిర్ణయించాలి!

గత వైకాపా ప్రభుత్వ హయాంలో పర్యావరణ ప్రసాదితమైన రుషికొండను డొలిచేసి.. సుమారు రూ.500 కోట్ల ప్రజాధనంతో ఏడుబ్లాకులుగా నిర్మించిన ప్యాలెస్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం పరిశీలించారు. గత నాలుగు నెలలుగా ఇక్కడి భవనాలు, ఉద్యానవనాల నిర్వహణ, విద్యుత్ వినియోగం కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి రావడంతో.. ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని.. దీనిపై ఒక నిర్ణయానికి రావాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అందులో భాగంగానే పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్, పర్యావరణ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్పటికే రుషికొండకు వచ్చి ఇక్కడి భవనాలను పరిశీలించారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు సైతం ఇక్కడి భవనాలను పరిశీలించారు. ఋషికొండపై తన స్వార్థం కోసం జగన్ మోహన్ రెడ్డి నిర్మించిన విలాసవంతమైన భవనాలపై ప్రజా కోర్టులో చర్చ జరగాలని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి తన విలాసవంతమైన జీవితం కోసం స్వార్థంతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేసి ఇలాంటి కట్టడాలు చేస్తారా? అని ఆశ్చర్యపోయారు. గుండె చెదిరిపోయే నిజాలు ఇక్కడ కనిపించాయంటూ... ఇలాంటి నేరాలు చెయ్యడానికి గుండె ధైర్యం కావాలని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

















# రెండురోజుల్లో సూపర్ ప్లాన్!

- రెండురోజుల్లో సూపర్ ప్లాన్!
- రాష్ట్ర భవిష్యత్‌ను మార్చే ప్రణాళికను ఆవిష్కరిస్తా
- విశాఖ రూపురేఖలు మరింత మార్చాల్సి ఉంది
- ఈ నగరానికి ఉజ్వల భవిష్యత్తు ఉంది...
- హైదరాబాద్‌లా వేగంగా అభివృద్ధి సాధిస్తుంది
- మేజర్ ప్రాజెక్టులే.. గేమ్‌ఛేంజర్ అవుతాయి
- రతన్ టాటా హబ్ గా ఏపీ...
- మోడల్ గ్రోత్ హబ్‌గా ఉత్తరాంధ్రతో కూడిన విశాఖ
- కలెక్టరేట్లో వివిధ అంశాలపై సీఎం సమీక్ష



విశాఖపట్నం (చైతన్య రథం): రాష్ట్ర భవిష్యత్తును మార్చే కొత్త ప్రణాళికను రెండు మూడురోజుల్లో ఆవిష్కరించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. పది పాయింట్ల ప్రణాళికతో 2047నాటికి అన్నింటా ముందుంటామని ధీమా వ్యక్తం చేశారు. మెట్రో రైల్, హైవేలు, పోర్టులు, పర్యాటకం, పరిశ్రమలు, అభివృద్ధి అంశాలను సమీక్షించారు. జీరో పావర్టీ దిశగా వేగంగా ముందుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఉద్యోగాల సృష్టి, కల్పన, నైపుణ్యాల పెరుగుదల, రైతు సాధికారత, ఆదాయం పెంపులో నంబర్‌వన్ కావాలన్నారు. తాగునీటి సంరక్షణ, ప్రపంచస్థాయి మౌలికవసతుల అభివృద్ధిలో దూసుకెళ్లాలని ఆకాంక్షించారు. స్వచ్ఛ ఏపీ దిశగా వేగంగా అడుగులు వేయాలని అధికారులకు సూచించారు. మానవ వనరుల నిర్వహణ, వినియోగం, శక్తివనరుల వినియోగం, నిర్వహణలో ముందుండాలని ఆకాంక్షిస్తూ.. అన్ని రకాల సాంకేతికత, పరిశోధనలో మనమే నంబర్ కావాలన్నారు. పీపీపీ విధానంలో సంపద సృష్టి జరిగిందని, ఇప్పుడిక పీ-4 విధానంతో అంతకుమించిన ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం డబ్బుకంటే మంచి ఆలోచనే ముఖ్యమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ప్రెన్యూర్ విధానానికి నాంది పలుకుదామని అంటూనే.. రతన్ టాటా హబ్‌గా ఏపీ... ఉత్తరాంధ్ర జిల్లాలతో ప్రత్యేక హబ్ ఏర్పాటు కావాలన్నారు. డ్రోన్ పాలసీలో భాగంగా ప్రతి డ్వాక్రా సంఘానికి రూ.8 లక్షల సాయం, డ్రోన్ వినియోగంపై అవగాహన కలిగించాలన్నారు. భవిష్యత్తును అంచనా వేస్తూ కలెక్టర్లు, అధికారులు సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. మానవ వనరుల వినియోగంలో 2047నాటికి ప్రపంచాన్ని ప్రభావితంచేసే స్థాయికి భారత్ ఎదుగుతుందని అంచనా వేస్తూ.. సంపద సృష్టి, అభివృద్ధికి డబ్బు కన్నా మంచి ఆలోచన ముఖ్యమని సూచించారు.

అలాగే, పీపీపీ విధానాల ద్వారానే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, సంపద సృష్టి జరుగుతుందని ఆ దిశగా కలెక్టర్లు, ఉన్నతస్థాయి అధికారులు ఆలోచించాలని, చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. విశాఖపట్టణం లాంటి మహానగరం రూపు రేఖలు మరింత మార్చాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. అభివృద్ధిలో రోడ్లు, ఎయిర్ పోర్టులు, పోర్టులు, మెట్రో ప్రాజెక్టులు గేమ్‌ఛేంజర్‌గా నిలుస్తాయని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా శనివారం విశాఖపట్టణం విచ్చేసిన ముఖ్యమంత్రి స్థానిక కలెక్టరేట్లో విశాఖపట్టణం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల కలెక్టర్లు, ఆయా శాఖల రాష్ట్రస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.

అభివృద్ధిపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు దిశా నిర్దేశం చేస్తూ.. -పంచ గ్రామాల సమస్యకు టైంబాండ్ పెట్టుకొని పరిష్కరించాలని సూచించారు. ప్రత్యామ్నాయ భూముల గుర్తింపు, కేటాయింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, నగరంలో గుంతలు రోడ్లు ఉండటానికి వీల్లేదంటూ.. ఎక్కడైనావుంటే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. తాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన, పైపులైన్లు, కుళాయిల ఏర్పాటు మార్చి నాటికి పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. జిల్లాలోని జలశయాల సామర్థ్యాలను గుర్తించి నీటి నిల్వ సామర్థ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలని, హెూటళ్లు మరిన్ని రావాలి... అభివృద్ధి చేయాలి... గ్రేహౌండ్స్ భూములను హెూటళ్లకు వినియోగించుకోవచ్చని సూచించారు. భోగాపురం ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చే నాటికి.. జిల్లాలోని అభివృద్ధి ప్రాజెక్టులన్నీ పూర్తి కావాలంటూనే.. శాంతిభద్రతల పరిరక్షణకు మరిన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీసీ కెమెరాల సంఖ్య పెంచాలని, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వాహనాల వేగాన్ని నియంత్రించి ప్రమాదాలను నియంత్రించాలన్నారు. విజిబుల్, ఇన్విజిబుల్ పోలీసింగ్ విధానం పెరగాలని, సూర్యఘర్ పథకంలో భాగంగా రూఫ్‌టాప్ సోలార్ ప్లాంటులు ఏర్పాటు చేసుకోవడంలో ప్రజలను మరింత ప్రోత్సహించాలన్నారు. ఆయుష్మాన్ భారత్, అపార్ అవశ్యకతపై విస్తృత అవగాహన కలిగించి.. ఫలాలు ఎక్కువ మందికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉచిత ఇసుక విధానం మరింత పారదర్శకంగా అమలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. అనకాపల్లి -అచ్యుతాపురం రోడ్డుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, పీపీపీ విధానాన్ని అనుసరించాలని సూచించారు. సుగర్ ఫ్యాక్టరీల ద్వారా కేవలం పంచదార ఉత్పత్తి మాత్రమే కాకుండా.. ఇథనాల్, డిస్టిలరీ ఉత్పత్తిపై దృష్టి సారించాలని, రైతులకు ప్రయోజనాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను గాడిన పెట్టాలని... ఉపాధ్యాయులకు శిక్షణ.. భవనాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. టూరిజం అభివృద్ధికి ఊతమిస్తూ... గిరిజన యువతను గైడులుగా మార్చి.. తగిన శిక్షణ ఇప్పించాలని సూచించారు. ఏజెన్సీల్లో డోలీమోత సమస్యకు చెక్ పెట్టాలని, ప్రభుత్వంపై సానుకూల దృక్పథం వచ్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు వ్యవహరించాలని కోరారు. అభివృద్ధి విషయంలో... పరిపాలన వ్యవహారాల్లో ప్రజాప్రతినిధులు అధికారులకు పూర్తి సహకారం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, హెూంమంత్రి వంగలపూడి అనిత, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఎక్సైజ్, మైనింగ్ మంత్రి కొల్లు రవీంద్ర, మహిళా శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, విశాఖ ఎంపీ శ్రీ భరత్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవి రావు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీ కృష్ణ శ్రీనివాస్, గణబాబు, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, కొణతాల రామకృష్ణ, కె.ఎస్.ఎన్. రాజు, బండారు సత్యనారాయణ, సుందరపు విజయ్ కుమార్, శిరీష, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, ఏపీఐఐసి వైస్ చైర్మన్ ఎం. అభిషిక్త్ కిషోర్, ఏపీ టిడ్కో ఎండీ బి. సునీల్ కుమార్ రెడ్డి, కలెక్టర్లు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, దినేష్ కుమార్, విజయ్ కృష్ణన్, విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేస్తున్న మంచిపనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- సీఎం చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమ పథకాల అమలు భేష్
- కూటమి నేతల సమష్టి కృషితోనే అఖండ విజయం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అదే స్ఫూర్తి చూపించాలి
- పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి పిలుపు
- జిల్లా కూటమి నేతల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి



భీమవరం (చైతన్యరథం): మూడు పార్టీల నేతలు కష్టపడి పని చేయడం కారణంగానే కూటమి ప్రభుత్వం అత్యధిక మెజారిటీతో అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. భీమవరంలో శనివారం నిర్వహించిన పశ్చిమగోదావరి జిల్లా కూటమి సభ్యుల ఆత్మీయ సదస్సులో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి హెూదాలో గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇన్‌ఛార్జి మంత్రి హెూదాలో తొలిసారి జిల్లాలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి ఈ క్రమంలో జిల్లాలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించారు. ఇందుకుగాను జిల్లాలో ఉన్న స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నేతలతో భేటీ అయ్యారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు జిల్లాలోని పలు సమస్యలను ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి.. సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వచ్చే పర్యటన నాటికి సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కూటమి నేతలు, కార్యకర్తల మీద ఉందని మంత్రి చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3000 ఉన్న పింఛన్‌ను ఒక్క సంతకంతో రూ.4000కు పెంచామని గుర్తు చేశారు. రూ. వెయ్యి పింఛను పెంచడానికి జగన్ మోహన్ రెడ్డికి ఐదేళ్లు పట్టిందని విమర్శించారు.

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి రైతన్నల భూమి హక్కులను కాపాడామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. 22 ఏ లోని భూముల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక నేతలు జిల్లాలో ఇసుక సమస్యను మంత్రి దృష్టికి తీసుకురాగా... దీనిపై స్పందించిన మంత్రి సాధ్యమైనంత త్వరగా సమస్యకు పరిష్కారం సూచిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు మూడు రెట్లు అధిక వ్యయం చేసినట్లు కూటమి నాయకులు తెలుపగా మంత్రి గొట్టిపాటి స్పందిస్తూ.. ట్రాన్స్‌ఫార్మర్ల ఖర్చును తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

జిల్లాలో రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయని మంత్రి గొట్టిపాటి అన్నారు. గత ప్రభుత్వం రహదారులను పూర్తిగా పట్టించుకోలేదని దాని ఫలితంగా ఎక్కడ చూసినా గుంతల రోడ్లే దర్శనం ఇస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం రోడ్ల మరమ్మతుల కోసం రూ. 800 కోట్లకు పైగా కేటాయించినట్లు పేర్కొన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల మాదిరిగా కూటమి పార్టీ నేతలు అంతా కలిసికట్టుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి కృషి చేయాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. అర్హులైన పట్టభద్రులందరూ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు.

### దీపం-2 సిలిండర్లు పంపిణీ

దీపం-2 పథకం లో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. పేదల కష్టాలు తీర్చేందుకు ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల కష్టాలు తీర్చేందుకు సీఎం చంద్రబాబు ఈ పథకం అమలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి అన్నారు. సంక్షేమం, అభివృద్ధి జోడుగుర్రాలుగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమాల్లో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు, భీమవరం, ఆచంట, ఉండి, తాడేపల్లిగూడెం, నరసాపురం, తణుకు ఎమ్మెల్యేలు రామాంజనేయులు, పితాని సత్యనారాయణ, రఘురామకృష్ణ రాజు, బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, అరిమిల్లి రాధాకృష్ణ, మాజీ మంత్రి పీతల సుజాత, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి చినబాబు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు తోట సీతారామలక్ష్మి, టీడీపీ, జనసేన బీజేపీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం

- పరిశ్రమలకు అవసరమైన ఎకో సిస్టమ్ సిద్ధం!
- యువతకు భారీగా ఉద్యోగాలిచ్చే పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- నైపుణ్య శిక్షణ ద్వారా అందుబాటులో పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులు
- ఏపీకి వచ్చి అన్నీ పరిశీలించాకే నిర్ణయం తీసుకోండి
- న్యూయార్క్ పెట్టుబడిదారుల సమావేశంలో మంత్రి నారా లోకేష్
- ప్రముఖ పారిశ్రామికవేత్తను కలవడానికి కాలి నడకన వెళ్ళిన లోకేష్

# పెట్టుబడులకు.. ఏపీ అత్యంత అనుకూలం



న్యూయార్క్: ఆంధ్రప్రదేశ్‌లో విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రగతిశీల ప్రభుత్వం పరిశ్రమలకు అవసరమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు చేసిందని, యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించే భారీ పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కూడా అందజేస్తోందని రాష్ట్ర విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమెరికా పర్యటన చివరి రోజున మంత్రి లోకేష్ న్యూయార్క్‌లోని విట్ బై హోటల్‌లో పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. అంతకుముందు న్యూయార్క్ మహానగరంలో బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్ పూర్ణ ఆర్ సగ్గుర్తిని కలవడానికి ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా వాహనం వదిలేసి కాలినడకన బయలుదేరి వెళ్లారు.

అనంతరం పారిశ్రామిక వేత్తలతో భేటీ అయిన మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో వివిధరంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరించారు. బ్లూప్రింట్‌తో వచ్చే పరిశ్రమలకు ఎటువంటి జాప్యం లేకుండా వెనువెంటనే అనుమతులు ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు చురుగ్గా పనిచేస్తోందని తెలిపారు.పరిశ్రమల ఏర్పాటుకు భారత్‌లో ఏ రాష్ట్రంలోనూ లేని అనుకూల వాతావరణం ఏపీలో ఉంది. 974 కి.మీ.ల సువిశాల తీరప్రాంతానికి అనుసంధానంగా రోడ్డు, ఎయిర్ కనెక్టివిటీ అందుబాటులో ఉంది. రాబోయే 18 నెలల్లో విశాఖ సమీపంలోని భోగాపురం వద్ద జీఎంఆర్ సంస్థ నేతృత్వంలో అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం కాబోతోంది. దీంతో ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారిపోతుంది. దీంతోపాటు రాష్ట్రంలో మూలపేట, కాకినాడ గేట్‌వే, మచిలీపట్నం, రామాయపట్నంల్లో 4కొత్త పోర్టులు అందుబాటులోకి వస్తాయి. ప్రస్తుతం వీటి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఆయా పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగా మానవ వనరులను సిద్ధం చేసేందుకు దేశంలోనే తొలిసారిగా స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. దీని ద్వారా పరిశ్రమలకు అవసరమయ్యే మ్యాన్‌పవర్ అందుబాటులోకి తెస్తాం. పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగా యూనివర్సిటీలు, కళాశాలల్లో విద్యతోపాటు యువతకు ప్రత్యేకమైన నైపుణ్య శిక్షణ ఇచ్చేలా వచ్చే ఏడాది నుంచి కరిక్యులమ్‌లో మార్పులు చేయబోతున్నాం.అమరావతిలో ఏర్పాటు చేయబోయే ఏఐ యూనివర్సిటీలో అంతర్జాతీయ స్థాయి ఏఐ నిపుణులు తయారవుతారు. ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ పరుగులు పెడుతోందని మంత్రి లోకేష్ చెప్పారు. పెట్టుబడులకు అన్నివిధాలా అనుకూలమైన వాతావరణం నెలకొన్న ఏపీని ఒకసారి సందర్శించాల్సిందిగా అమెరికా పారిశ్రామికవేత్తలకు లోకేష్ విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో టామ్ ఫ్రాంకో (సీనియర్ అడ్వయిజర్, సిడి అండ్ ఆర్), టాడ్ రప్పర్ట్ (సీఈఓ, రప్పర్ట్ ఇంటర్నేషనల్), ఎరిక్ గెర్టర్ (ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అండ్ సీఈఓ, యుఎస్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్), రాబర్ట్ టిచియో (సీఈఓ, ఫోర్టెస్క్ క్యాపిటల్), సంజయ్ పటేల్ (వైస్ చైర్మన్, అపోలో క్యాపిటల్), రిచర్డ్ డ్రెస్డెల్( సీనియర్ ఎండి, మెడి మేడిసన్ రివర్ క్యాపిటల్), కెన్ నోవాక్ (ఎండి, అలెక్స్ బ్రౌన్ అండ్ రేమండ్ జేమ్స్), సుసాన్ ఫోర్సింగ్డల్ (ఎండి, ఎలయెన్స్ క్యాపిటల్), డ్యానీ ఫ్రాంక్లిన్ (పార్టనర్,బుల్లీ పల్పిట్ ఇంటర్నేషనల్), థామస్ పొంపిడో (పార్టనర్ అండ్ ఫౌండర్, మార్కర్ ఎల్ఎల్‌సి), జిమ్ ఊలెరి (ఫౌండింగ్ పార్టనర్, ఊలెరి అండ్ కో), మిచైల్ డబ్లియర్(ఫౌండర్, డబ్లియర్ అండ్ కంపెనీ), జెఫ్ మ్యాక్ టిర్లిన్ (మేనేజింగ్ పార్టనర్, న్యూ క్యాపిటల్), ధ్రువ్ గోయల్ (సీఈఓ, ఫోర్ లయన్ క్యాపిటల్), నిఖిల్ సిన్హా (సీఈఓ, వన్ వ్యాలీ), సన్ గ్రూప్ వైస్ చైర్మన్ శివ్ ఖేమ్కా, ఎండి వైద్యనాథన్ శివకుమార్, డైరెక్టర్లు జయశ్రీ ఖేమ్కా, ఇలినా దూబే పాల్గొన్నారు.









న్యూయార్క్ మహానగరంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా తాను బస చేసిన హోటల్ సమీపంలో ఒక పారిశ్రామిక వేత్తను కలవడానికి వాహనం వదిలేసి కాలినడకన వెళ్తున్న మంత్రి నారా లోకేష్.

# రోడ్లపై గుంతల పూడ్చివేతకు శ్రీకారం

## విశాఖలో ప్రారంభించిన మంత్రులు

విశాఖపట్నం(చైతన్యరథం): విశాఖ సిరిపురం జంక్షన్‌లో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని శనివారం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ, ఎంపీ భరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడు తూ వైసీపీ హయాంలో రాష్ట్రంలోని రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని, రోడ్లపై తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. వైసీపీ నేతలు ప్రజాధనం దోచుకుని తమ అవసరాలు పూడ్చుకున్నారు తప్ప రోడ్లపై గుంతలు పూడ్చలేదని మండిపడ్డారు. సంక్రాంతి నాటికి యుద్ధప్రాతిపదికన రాష్ట్రంలోని రోడ్లపై ఉన్న గుం తలు పూడ్చుతామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విశాఖ నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.



# మళ్లీ పట్టాలెక్కిన బ్రాండ్ ఏపీ

## లోకేష్ అమెరికా టూర్ గ్రాండ్ సక్సెస్!

- జైత్రయాత్రలా సాగిన పెట్టుబడుల యాత్ర!
- పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపిన యువ కెరటం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వ విధ్వంసక విధానాల కారణంగా దారితప్పిన పారిశ్రామిక రంగాన్ని గాడిన పెట్టేందుకు మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి పెట్టుబడిదారుల్లో నూతనోత్సాహం నింపుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడానికి వారం రోజులపాటు యువనేత లోకేష్ చేపట్టిన అమెరికా టూర్ జైత్రయాత్రలా సాగింది. వారం రోజుల యాత్రలో మంత్రి లోకేష్ ఏ దిగ్గజ కంపెనీ వద్దకు వెళ్ళినా రెడ్ కార్పెట్ స్వాగతం లభించింది. లోకేష్‌లో చంద్రబాబు విజన్‌ను చూసిన పారిశ్రామికవేత్తలు బ్రాండ్ ఏపీ మళ్లీ పట్టాలు ఎక్కిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులపై లోకేష్ ప్రతిపాదనలను పరిశీలించి త్వరలో గుడ్‌న్యూస్ చెబుతామని సంకేతాలిచ్చారు. గత ఐదేళ్లుగా కోడిగుడ్డు కథలతో కాలక్షేపం చేసిన పాలకులకు చూసిన జనం...ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కొలువైన ప్రజాప్రభుత్వం పనితీరుతో బేరీజు వేసు కుంటూ మళ్లీ రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2025 జనవరిలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యాన దావోస్‌లో జరిగే పెట్టు బడుల సమావేశం నాటికి లోకేష్ చేసిన తొలి ప్రయత్నం సత్ఫలితాలనిచ్చే అవకాశాలు కనిపిస్తున్నా యి. ఐదేళ్ళ పాటు అరాచక పాలనలో శిథిలావస్థకు చేరిన పారిశ్రామిక రంగానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆశాకిరణంలా మారారు.

### మంత్రి లోకేష్ ఏం చేశారు?

గతనెల 25వ తేదీన అమెరికా పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేష్ వారం రోజుల పాటు 100 మందికి పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. విజనరీ లీడర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వాన రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక అమలుచేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను వివరించి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. వారం రోజులు అవిశ్రాంతంగా సాగించిన సుడిగాలి పర్యటనలో ప్రపంచంలోనే దిగ్గజ కంపెనీలుగా పేరొందిన మైక్రోసాఫ్ట్, టెస్లా, అమెజాన్, ఎన్ విడియా, యాపిల్, గూగుల్ క్లౌడ్, పెరోట్ గ్రూప్, రేవేచర్, సేల్స్ ఫోర్స్, ఫాల్కన్ ఎక్స్, ఈక్వెనెక్స్, జెడ్ స్కాలర్, తదితర కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. గత నెల 29వ తేదీన లాస్‌వేగాస్‌లో 23దేశాల నుంచి 2300 చిన్న, మధ్యతరహా పారిశ్రామికవేత్తలు హాజరైన ఐటి సర్వ్ సినర్జీ సమ్మిట్‌కు విశిష్ట అతిథిగా హాజరై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అనుకూల తలను వివరించారు. యుఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్, ఇండియాస్పోరా ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఇదే మంచి తరుణమంటూ చైతన్యాన్ని నింపారు. స్టాన్‌ఫోర్డ్ వర్సిటీలో చదవడంతోపాటు ప్రపంచబ్యాంకులో పనిచేసిన అనుభవంతో ఏపీలో పారిశ్రామికాభివృద్ధికి తాము చేపడుతున్న నిర్మాణాత్మక చర్యలు, డిజిటల్ గవర్నెన్స్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలను ఆయా కంపెనీల అధినేతలకు తెలియ జేశారు. ఆంధ్రప్రదేశ్‌పై గత ఐదేళ్లుగా నెలకొన్న దురభిప్రాయాన్ని తొలగించి, పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం కలిగించడంలో మంత్రి లోకేష్ కృతకృత్యులయ్యారు.



### గత 5 ఏళ్లలో ఏం జరిగింది?

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన మొత్తం విధ్వంసమే ఎజెండాగా సాగింది. పరిశ్రమలకు ప్రోత్సాహకాల స్థానంలో కమీషన్ల కోసం వేధించారు. 2014-19 నడుమ విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు రేయింబవళ్లు శ్రమించి రాష్ట్రానికి తెచ్చిన పరిశ్రమలు 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వ అరాచకాన్ని భరించలేక పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. కియా ఉన్నతాధికారిని ఎంపీ గోరంట్ల మాధవ్ బహిరంగంగానే బెదిరించిన ఘటనను యావత్ ప్రపంచం చూసింది. దీంతో రూ.2వేల కోట్ల విలువైన కియా అనుబంధ సంస్థలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. నాటి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశరెడ్డి కమీషన్ల కోసం బెదిరించటంతో అనంతపురం జిల్లా నుంచి జాకీ పరిశ్రమ పరారైంది. చంద్రబాబు కష్టపడి ఒప్పించిన లులూ సంస్థ వైసీపీ పాలకుల అరాచకానికి భయపడి వెళ్లిపోయింది. (చంద్రబాబునాయుడు నేతృత్వంలో తాజాగా ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఇటీవలే ఈ సంస్థ మళ్లీ విశాఖకు రావడానికి ముందుకు వచ్చింది.) రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్షమందికి ఉపాధి కల్పించే అమర్‌రాజా బ్యాటరీస్‌ను రాజకీయ కక్షతో వేధించడంతో, ఆ సంస్థ లిథియమ్ బ్యాటరీ యూనిట్‌ను తెలంగాణాలో ఏర్పాటు చేసుకుంది. రేణిగుంటలో రిలయన్స్ (రూ.15వేల కోట్లు), విశాఖలో అదానీ డేటా సెంటర్ (రూ.70వేల కోట్లు), బిఆర్ షెట్టి సంస్థలు (రూ.12వేల కోట్లు), ఒంగోలులో ఏపీపీ పేపర్ మిల్స్ (రూ.24వేల కోట్లు) ఏర్పాటుకు కంపెనీలతో చంద్రబాబు ఒప్పందాలు చేసుకుంటే, వైసీపీ పాలనలో అవన్నీ వెళ్లిపోయాయి. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. గత ఐదేళ్ల చీకటి పాలనలో పెట్టుబడిదారుల్లో నెలకొన్న అభద్రతాభావాన్ని తొలగించి భరోసా కల్పించడం ద్వారా తిరిగి రాష్ట్రానికి రప్పించే గురుతర బాధ్యతను మంత్రి నారా లోకేష్ తలకెత్తుకున్నారు.

### బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే ఆపరేషన్

వాస్తవానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా ఈ ఏడాది జూన్ 24వ తేదీన బాధ్యతలు చేపట్టిన మంత్రి నారా లోకేష్ అప్పటినుంచే ఆపరేషన్ ప్రారంభించారు. జగన్ రివర్స్ పాలనలో ఐదేళ్లపాటు రాష్ట్రం వైపు చూడటానికి కూడా భయపడిన పారిశ్రామికవేత్తల్లో విశ్వాసాన్ని నింపేందుకు పలు దఫాలుగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ప్రతినిధులతో చర్చించారు. వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, ఏపీఈడీబీ (ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు) సీఈవో, సీఐఐ ప్రతినిధులు సభ్యులుగా ఏర్పాటైన ఇండస్ట్రీస్ కన్సల్టేటివ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. విశాఖలో రెండుసార్లు ఏపీ ఐటి అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి ఆదేశాలు జారీచేశారు. మంత్రి లోకేష్ చేపట్టిన చర్యలతో పారిశ్రామికవేత్తలకు నమ్మకం కుదిరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసేందుకు అమరావతికి వచ్చిన టాటా గ్రూపు చైర్మన్ చంద్రశేఖరన్‌తో కేవలం 90 నిమిషాలు భేటీ అయి విశాఖలో టీసీఎస్ సంస్థ ఏర్పాటుకు ఒప్పించారు. దీనిద్వారా 10వేల మంది ఐటి నిపుణులకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించి, త్వరలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు టీసీఎస్ ఏర్పాట్లు చేసుకుంటోంది. రాష్ట్రంలో ఫాక్స్‌కాన్ సిటీని ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడకు వచ్చిన హెచ్‌సీఎల్ సంస్థ ప్రతినిధులతో మంత్రి లోకేష్ భేటీ అయ్యాక, మరో 15వేల ఉద్యోగాలు కల్పించేలా సంస్థను విస్తరించేందుకు ఆ సంస్థ సిద్ధమైంది. బ్రాండ్ ఏపీ కోసం కేవలం 4నెలల వ్యవధిలో మంత్రి లోకేష్ చేసిన ప్రయత్నాలతో పెట్టుబడిదారుల్లో కొత్త జోష్ నెలకొంది.

# దీపం పథకం పేద మహిళలకు వరం

**- మహిళల అభ్యున్నతికి, సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల**




తిరుపతి (చైతన్యరథం): పేదల సమస్యలు అర్థం చేసుకున్న కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దీపం - 2 పథకం అమలు ద్వారా పేద మహిళలకు భరోసా కల్పించేలా సంవత్సరానికి 3ఉచిత సిలిండర్లు అంద జేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. శనివారం సాయంత్రం తిరుపతిలోని చెన్నారెడ్డి కాలనీ మునిసిపల్ ప్రైమరీస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన దీపం-2 ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ వేంకటేశ్వరస్వామి కొలు వైన తిరుపతి జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించు కోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ పేద మహిళల కష్టాలు తీర్చేందుకు దీపం -2 పథకం కింద సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు సీఎం చంద్రబాబు అందజేస్తున్నారన్నారు. చంద్రబాబు హయాంలో గతంలో కూడా దీపం పథకం కింద పేద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించార న్నారు. ఇప్పుడు దీపావళి పండుగ కానుకగా దీపం -2 పథకాన్ని శ్రీకాకుళం జిల్లాలో ముఖ్యమంత్రి ప్రారంభిం చారన్నారు. కోటీ యాభై లక్షల మందికి ఈ పథకం ద్వారా లబ్ది జరుగుతోందన్నారు. దేశంలో ఎక్కడా లేనంత ఎక్కువ మొత్తంలో సామాజిక పెన్షన్లు మన రాష్ట్రంలోనే ఇస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్ప డ్డాక ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్‌ను రూ.3000 నుంచి రూ.4000కు పెంచామని తెలిపా రు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్క టిగా అమలు చేస్తున్నామన్నారు. అన్నీ ప్రణాళికా బద్ధం గా చేపడుతున్నామని, విపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూటమి నేతలు, కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపు ఇచ్చారు. యాక్టివ్ గ్యాస్ కనెక్షన్, తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరూ మూడు ఉచిత సిలిండర్ల పథకానికి అర్హులని తెలిపారు. దీపం-2 పథకంలో ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఏడాదికి 3 సిలిండర్లను ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తుంద న్నారు. ఈ పథకం కింద గ్యాస్ సిలిండర్ బుక్ చేసు కొనే లబ్ది దారులు ముందు సొమ్ము చెల్లిస్తే.. ఆ మొత్తం వారి వ్యక్తిగత ఖాతాలకు 24గంటల నుండి 48 గంట ల్లో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు.

జేసీ శుభంబన్సల్ మాట్లాడుతూ లబ్ధిదారులకు ఈ-కేవైసీ ఇబ్బందులు ఉంటే వాటిని త్వరితగతిన పరిష్క రించి అర్హులైన అందరికీ దీపం-2 పథకం లబ్ది చేకూరే లా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం అధికారులతో కలిసి లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిం డర్లను మంత్రి పంపిణీచేశారు. తరువాత అదే వార్డులో రోడ్డుపై గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని అధికారులతో కలిసి మంత్రి నాదెండ్ల ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్, తిరుపతి ఆర్డీఓ రాంమోహన్, డిప్యూటీ కమిషనర్ అమ రయ్య,మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తూడా మాజీ చైర్మన్ నరసింహ యాదవ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అంతకు ముందు తిరుపతిజిల్లాలో రెండు రోజుల పర్యటననిమిత్తం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న మంత్రి నాదెండ్లకు శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసులు, సివిల్ సప్లైస్ డీఎం సుమతి, జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి రాజు, రేణిగుంట ఇన్‌ఛార్జి తహసీల్దార్ శ్యామ్ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు తదితరులు ఘనస్వాగతం పలికారు. విమానాశ్రయం వెలుపల కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హర్షధ్వానాలతో మంత్రికి స్వాగతం పలికారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములును విస్మరించటమా?



- వైసీపీ నేతల మతిలేని విమర్శలు
- మంత్రి పార్థసారథి మండిపాటు
- జయంతి, వర్ధంతులను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందని స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం విస్మరిస్తోంటూ వైసీపీ నేతలు విమర్శించటం హాస్యాస్పదమన్నారు. విజయవాడలో శనివారం టీడీపీ నాయకుడు గొట్టిపాటి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పార్థసారథి మాట్లాడుతూ మహనీయులను స్మరించుకునే కార్యక్రమాల నిర్వహణలో సీఎం చంద్రబాబు ముందుంటారని వివరించారు.

**బీసీలకు అధిక ప్రాధాన్యత**

తెలుగుదేశం పార్టీ బలహీన వర్గాల వారికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవిని బలహీన వర్గాల వారికి ఇవ్వటం గొప్ప విషయమని మంత్రి అన్నా రు. మంత్రి వర్గంలోను, ఇతర పదవులు కేటాయించటంలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని మంత్రి పార్థసారథి తెలిపారు. ప్రతీ నియోజక వర్గంలో లక్ష మందికి పార్టీ సభ్యత్వం ఉండాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారని, ఆ లక్ష్యాన్ని చేరుకోవటానికి నాయకులందరూ కృషిచేయాలని పిలుపు ఇచ్చారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్‌రావు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, పార్టీ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




### రాజధాని రైతులతో

## ప్రపంచబ్యాంకు, ఏడీబీ ప్రతినిధుల భేటీ

అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి రైతులతో సీఆర్డీఏ, ప్రపంచబ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) ప్రతినిధులు భేటీ అయ్యారు. రాజధానిలో చేపట్టే ప్రాజెక్టులపై రైతులతో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. రైతుల సందేహాలను చాలా వరకు నివృత్తి చేసినట్లు సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్ తెలిపారు. సమావేశం అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. రైతులు చెప్పిన 90 శాతం అంశాలు ఒప్పందంలో ఉన్నవేనన్నారు. కోర్టు కేసులపై త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుంది. ఈ ఒప్పందాలు పూర్తయితే ఇంకా రుణాలు ఇచ్చేందుకు పలు సంస్థలు ముందుకు వస్తాయి. దాదాపు రూ.30 వేల కోట్ల రుణం వచ్చేందుకు అవకాశం ఉంది. ఈ నెల 11న రుణాల మంజూరుపై సంతకాలు చేస్తారు. రుణాలు వచ్చిన వెంటనే అమరావతి నిర్మాణం ప్రారంభిస్తామని కమిషనర్ వెల్లడించారు.

**భవిష్యత్తులోనూ మా సహకారం ఉంటుంది: ప్రపంచ బ్యాంకు ప్రతినిధి**

అమరావతి నిర్మాణంలో భాగం అవుతున్నందుకు సంతోషంగా ఉందని ప్రపంచ బ్యాంకు ప్రతినిధి అన్నారు. ఇది ప్రజా రాజధాని అని.. వారి భాగస్వామ్యం అవసరం అని అభిప్రాయపడ్డారు. అమరావతికి భవిష్యత్తులోనూ ప్రపంచ బ్యాంకు సహకారం ఉంటుందన్నారు.

### వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌పై

## పోలీసులకు వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు

- అత్యాచార బాధితుల పేర్లు వెల్లడించారని ఆగ్రహం

విజయవాడ (చైతన్యరథం): వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌పై ఏపీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అత్యాచార బాధితుల పేర్లను మాధవ్ వెల్లడిస్తున్నారని విజయవాడ సీపీ రాజశేఖరబాబుకు శనివారం ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అత్యాచార బాధితుల పేర్లు వెల్లడించడం దుర్మార్గమని, ఈ నేరానికి పాల్పడిన మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌పై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. రాజకీయపరమైన నిర్ణయాన్ని వారంలో ప్రకటిస్తానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. వాసిరెడ్డి పద్మ ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా ఆమె వైసీపీ అధ్యక్షుడు జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు.

# పోలవరంపై జగన్ కపట ప్రేమ!

పోలవరం ఎత్తును పరిమితం చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నా ఎందుకు స్పందించట్లేదని మాజీ సీఎం జగన్ ప్రశ్నిస్తూ పోలవరంపై మొసలి కన్నీరు కార్చారు. ఎన్డీయేలో భాగస్వామిగా, కేంద్ర కేబినెట్‌లో పార్టీ ఎంపీలు ఉండి కూడా ఎందుకు ఈ అంశంపై అభ్యంతరం చెప్పలేదంటూ గతాన్ని మరచి గగ్గోలు పెడుతున్నాడు జగన్.

గొర్రెతోలు కప్పుకొన్న తోడేలు, మేకవన్నె పులివంటి మాటలకు అతికినట్లు సరిపోయే నయవంచక వ్యక్తిత్వం జగన్మోహన్ రెడ్డిది. చేసిన పాపం గోచిలో పెట్టుకుని కాశీకిపోయి, హరహరా అన్నాడట వెనకటికొకడు. జగన్ రెడ్డి మాటలూ అలాగే ఉన్నాయి. పోలవరాన్ని పాడుపెట్టి ఎడాపెడా గుండెలు బాదుకుంటున్నారు. పోలవరం కోసం తానేదో రక్తమాంసాలను దారబోసినట్లు తెగ బాధ పడిపోతున్నారు. కానీ పోలవరంపై నక్క వినయం, కొంగ జపాలతో జనాన్ని మభ్యమభ్య మభ్యపెట్ట లేనన్న విషయం జగన్ గుర్తించాలి. పోలవరాన్ని ఉద్ధరించిన అవతార పురుషుడిగా తనను తానే కీర్తించుకొంటున్న మేకతోలు జగన్ చరిత్రేమిటి? పూతకుముందే పురుగు పట్టినట్లు పోలవరాన్ని పొట్టన పెట్టుకొన్న ఘనుడు జగన్‌రెడ్డి అని ప్రపంచమంతా తెలుసు. ఆంధ్రప్రదేశ్‌కి బహుళ ప్రయోజనాలు చేకూర్చే పోలవరం భవిష్యత్‌ను అన్నివిధాలా అనిచ్చితిలోకి నెట్టిన జగన్ రైతాంగంతోపాటు అంధ్రప్రదేశ్ ఉసురు పోసుకున్న చరిత్ర జగన్‌రెడ్డిదేనని అందరికి తెలిసిందే. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పెరగడం వాస్తవం. వ్యయం ఎందుకు పెరిగిందన్నది కూడా అందరికీ తెలుసు. 2013 కొత్త భూసేకరణ చట్టం ప్రకారం పోలవరం నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారం, పునరావాస వ్యయం భారీగా పెరిగిన అంశాన్ని గుర్తించకుండా అంచనాలు రూ.55,548.87 కోట్లకు పెంచారని, కమీషన్లకు కక్కుర్తిపడి అంచనా వ్యయం పెంచారని, ప్రాజెక్టు ఆసాంతం అవినీతి, అక్రమాలని అడ్డగోలుగా ప్రతిపక్ష నాయకుడిగా జగన్మోహన్‌రెడ్డి ఆరోపణలు చేస్తూ కేంద్రానికి లేఖలు రాసి, సాక్షి పేపర్‌లో తప్పుడు కథనాలు రాసి పోలవరాన్ని అడ్డుకున్నది జగన్‌రెడ్డి కాదా? పోలవరాన్ని రెండు దశల్లో పూర్తి చేస్తామంటూ ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు కుదించిన ఘనుడు జగన్‌రెడ్డే. అసలు ఆ దిశగా కేంద్రానికి లేఖలు రాసింది, పీపీఏతో పలుమార్లు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపింది ఆయనే. పోలవరం పూర్తిచేసి నదులు అనుసంధానం చేసుకోగలిగితే రాష్ట్రానికి కరువు అనేది లేకుండా చెయ్యాలని 45.72 మీటర్ల ఎత్తుతో 196.40 టీఎంసీల నీటిని నిల్వ ఉంచేలా ప్రాజెక్టుకు డిజైన్ చేసింది గత తెలుగుదేశం ప్రభుత్వం. కానీ 2019లో జగన్ సీఎం అయిన తరువాతనే పోలవరం ఎత్తు బ్యారేజీ స్థాయికి 41.15 మీటర్లకు తగ్గించారు. దశలవారీగా ప్రాజెక్టు పూర్తిచేస్తామని జగన్‌రెడ్డే అనేకసార్లు అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. తొలి దశలో 41.15 మీటర్ల కాంటూరులో 115 టీఎంసీ నిల్వ చేస్తామని, రెండోదశలో 45.72 మీటర్ల ఎత్తున 196.40 టీఎంసీ నిల్వ చేస్తామని పాట మొదలుపెట్టింది జగన్ కాదా?

అసెంబ్లీలో అదే చెప్పారు. అదే చేశారు. పోలవరం నిల్వ సామర్థ్యాన్ని తగ్గించేస్తున్నారని ఆంధ్రజ్యోతి పలు కథనాలు రాసిందని ఆ పత్రికపై విషంకక్కుతూ సాక్షిలో కథనాలు రాశారు తప్ప, 45.72 మీటర్ల కాంటూరులో 196.4 టీఎంసీ గరిష్ట నీటినిల్వ సామర్థ్యం మేరకు భూసేకరణ చేపడతామన్న హామీ మాత్రం ఇవ్వలేదు. ప్రధాని మోదీకి రాసిన లేఖలోనూ తొలిదశలో 41.15 మీటర్ల ఎత్తుకు అవసరమయ్యే రూ.12,567 కోట్లు విడుదల చేయాలని జగన్ కోరింది నిజం కాదా? ఈ రోజు పోలవరంపై మొసలి కన్నీరు కారుస్తూ పెడబొబ్బలు పెట్టడం విడ్డూరంగా లేదా? గతంమరచి పోలవరంపై గగ్గోలుపెడుతూ రోత సాక్షి పేపర్‌లో రాతలు రాయిస్తున్నారు. పీపీఏలకు పంపిన ఆ లేఖల్లో ఫేజ్ 1అని, ఫేజ్-2 అని పేర్లు పెట్టి 41.15మీటర్ల ఎత్తులో మొదటి దశ పూర్తికి రూ.10,911 కోట్లు ఇవ్వాలని పీపీఏ సీఈవోను జగన్ కోరడం నిజం కాదా? జగన్ ప్రభుత్వమే 41.15 మీటర్ల కాంటూరును తెరపైకి తెచ్చి ఎత్తిపోతల పథకాన్ని సిద్ధం చేసింది నిజం కాదా? గత ప్రభుత్వ తప్పిదాలవల్ల 2020లో వచ్చిన వరదలకు డయాఫ్రం వాల్ దెబ్బతిందని ఐఐటీ-హైదరాబాద్ నిపుణులు



తేల్చింది వాస్తవం కాదా? నిజాలు నీటముంచి అబద్ధాలతో విషంగక్కుతున్నారు. 150 అడుగులు నిర్మాణం చేయాల్సిన పోలవరం ప్రాజెక్టును 130 అడుగులకే భూసేకరణ పరిహారానికి పరిమితం చేసి, విశాఖకు తాగునీటిని అందించేందుకు ఎడమకాలువ వుండగా ఎత్తిపోతల పథకం ద్వారా తాగునీరందిస్తామని, పైపులైను వెయ్యడానికి ఆలోచించాలని అధికారులను ఆదేశించింది జగన్‌రెడ్డి కాదా? పోలవరం ఎత్తు తగ్గించమని కేసీఆర్ అడగగానే పోలవరం ఎత్తు తగ్గించి ఆంధ్రప్రదేశ్‌కి వురి బిగించాలని చూసిన జగన్‌రెడ్డి.. నేడు పోలవరంపై మొసలి కన్నీరు కారుస్తున్నారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పనులు ఏడాదిన్నర ఆలస్యం చేసి డయాఫ్రం వాల్ విధ్వంసానికి జగన్ కారకుడయ్యారు. పోలవరానికి కేంద్రం ఇచ్చిన రూ.3,800 కోట్ల నిధులను దారి మళ్లించిన ఘనుడు జగన్‌రెడ్డి.

45.72 మీటర్ల కాంటూరులో 196.4 టీఎంసీ నీళ్లు ప్రాజెక్టులో నిల్వ ఉంచితే వరద నీటితో కలిపి 320 టీఎంసీ నీటిని వాడుకోవచ్చని ప్రాజెక్టులో నిల్వచేసిన నీటిలో 99శాతం వాడుకునే అవకాశం ఉందని అప్పటి సీఎం చంద్రబాబు భావించారు. డయాఫ్రం వాల్‌పై తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.446 కోట్లు అయితే, జగన్ అసమర్థ నిర్వాకంవల్ల డయాఫ్రమ్ వాల్ డ్యామేజీ అయింది. ఈ రోజు సమాంతరంగా కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలంటే రూ.990 కోట్లు ఖర్చు కానున్నది. ఎగువ కాఫర్ డ్యామ్‌లోని ఖాళీలను సకాలంలో పూడ్చని కారణంగానే డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందం స్పష్టం చేసింది. దిగువ కాఫర్ డ్యామ్ పనుల్లో ఆలస్యం మూలంగానే ప్రధాన ఆనకట్టవరకు వరద ముంచెత్తిందని, కేంద్ర సంస్థల హెచ్చరికలను పెడచెవిన పెట్టారని, పోలవరం ప్రాజెక్టు అథారిటీ కడిగి పారేసింది. ప్రాజెక్టులో అత్యంత కీలకమైన స్పిల్ వేకు రక్షణగా రూ.81 కోట్లతో నిర్మించిన గైడ్ బండ్ కుంగిపోయింది. కట్టిన ఏడాదిలోనే గైడ్ బండ్ కుంగితే అదో చిన్న సమస్యగా తేల్చిన జగన్‌రెడ్డి పోలవరాన్ని ఉద్ధరించినట్లు చెప్పడం సిగ్గు చేటు. సహాయ, పునరావాస వ్యయాన్ని తగ్గించేందుకు వీలుగా ప్రాజెక్టు ఎత్తునే తగ్గించి రాష్ట్ర ప్రయోజనాలను ఫణం పెట్టాలని చూసారు. తనకి పోలవరంపై మాట్లాడే నైతికత, అర్హత ఉన్నదా అని జగన్ ఆలోచించాలి. నిబద్ధత, అంకితభావంతో పోలవరానికి మేలు చేస్తే జగన్ మాట్లాడవచ్చు. కానీ పోలవరాన్ని విధ్వంసం చేసి, పోలవరం ఎత్తుతగ్గించి రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీయాలని చూసిన జగన్‌రెడ్డి కూటమి ప్రభుత్వం ఎత్తు తగ్గిస్తుందని విషం కక్కడమేమిటి? అధికారంలో ఉన్నప్పుడు చేయాల్సినంత విధ్వంసం చేసి అధికారం కోల్పోయాక పోలవరంపై మొసలి కన్నీరు కార్చడం చూసి జనం నవ్వుకుంటున్నారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పనులు ఏడాదిన్నర ఆలస్యంచేసి.. డయాఫ్రం వాల్ విధ్వంచేసి.. పోలవరానికి కేంద్రం ఇచ్చిన రూ.3,800 కోట్ల నిధులను దారి మళ్లించిన జగన్‌రెడ్డికి పోలవరం నిర్మాణంపై ఉన్న శ్రద్ధ, చిత్తశుద్ధి ఏపాటిదో ఏపీ ప్రజలు అర్థంచేసుకోవాలి. పోలవరంపై కుట్రతో వ్యవహరించిన జగన్‌రెడ్డి.. ఇప్పుడు కపట ప్రేమ చూపిస్తున్నారు. జగన్ అమాయక ముఖం పెట్టి పోలవరంపై శోకాలు పెడుతూ కార్చే మొసలి కన్నీళ్లకు రాష్ట్ర ప్రజలు కరిగిపోవడం లేదు సరికదా, నవ్వుకుంటున్నారు. పాతాళంలో పాతరేసినా జగన్‌రెడ్డికి పిచ్చ బుద్ధులు పోలేదు అంటున్నారు ప్రజలు.

- నీరుకొండ ప్రసాద్

# అబద్ధాల్లో అంబటిది అందె వేసిన చెయ్యి



- పోలవరం ఎత్తు తగ్గించినట్లు ఆధారాలు చూపండి?
- ఆరోపణలు నిరూపించే దమ్ము ఉందా మీకు?
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం

అమరావతి(చైతన్యరథం): అబద్దాలు ఆడటంలో మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుది అందె వేసిన చెయ్యి అని జలవనరుల మంత్రి నిమ్మల రామా నాయుడు అన్నారు. పోలవరంపై అంబటి వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ట్విట్టర్‌లో నిమ్మల స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించినట్లు ఆధారాలు ఉంటే చూపండి? అని ప్రశ్నించారు. నిద్రపోయే వాళ్లని లేపొచ్చు కానీ నిద్ర నటించే వాళ్లను ఎవరు లేపగలరు? అలాగే అంబటికి అన్నీ తెలుసునన్నారు. అయినా వాళ్ల పార్టీ అధినేత మెప్పుకోసం ఆయన చెప్పిన అబద్దాలనే అంబటి పదేపదే చెబుతున్నా రన్నారు. పోలవరం ఎత్తు తగ్గిస్తున్నట్లు అసలు మీకు ఎవరు చెప్పారు? ఎప్పుడు చెప్పారు? మీ దగ్గర ఆధారాలు ఉంటే వెల్లడించాలి.. మాకు తెలియకుండా మీ వైసీపీకి, మీ పార్టీ నేతలకు మాత్రమే పంపారా? అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజె క్టు ఎత్తు 45.72 మీటర్లకు పెంచి పూర్తి చేస్తామని నేను చెబితే సరిపోదా.. ప్రధాని మోదీ, కేంద్ర జల శక్తి మంత్రితో చెప్పించాలని అనడానికి మీకు అసలు సిగ్గుందా అని ధ్వజమెత్తారు. కేంద్రం, రాష్ట్రంలోనూ రెండు కూడా ఎన్డీయే ప్రభుత్వాలే.. మాది డబుల్ ఇంజిన్ సర్కార్.. ఆ విషయం గుర్తెరిగి మాట్లాడాలని హితవుపలికారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలది ఒకటే మాట..ఒకటే బాట.. మా అధినేత చంద్రబాబుకు పోలవరం, అమరావతి రెండూ రెండు కళ్లు అని వ్యాఖ్యానించారు. ప్రగతి, సంక్షేమం ఆయనకు సమ ప్రాధాన్యం..అందువల్ల పోలవరాన్ని సాంకేతిక సలహా మేరకు ముందుకు తీసుకువెళతామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుపై మాకు 100కు 150 శాతం చిత్తశుద్ది ఉంది..పోలవరం అవశ్యకత మీకంటే మాకు బాగా తెలుసునని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు కుదించేలా చంద్రబాబు కేం ద్రంతో రహస్య ఒప్పందం చేసుకుని ఆ విషయం గోప్యంగా ఉంచినట్టు అంబటి ఆరోపించడం చూస్తే ఆయన మానసిక పరిస్థితి మీద అనుమానం వస్తుందన్నారు. అక్టోబరు 9న ఇచ్చిన రూ.2348 కోట్లు మళ్లించామనడం అదొక తప్పుడు ఆరోపణ అని కొట్టిపారేశారు. దానిని నిరూపించే దమ్ముందా మీకు? అని ప్రశ్నించారు. నేను మళ్లీ చెబుతున్నాను..పోలవరం ప్రాజెక్టును నిర్దేశిత సాంకేతిక ప్రమాణాల మేరకు నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. వైసీపీ నాయకులు అబద్దాలు ఆపి డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలని హితవుపలికారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా మసకబారిన మీ పార్టీ ఐతికి బట్టకట్టడం అసాధ్యమని స్పష్టం చేశారు.

# సంక్రాంతికి రోడ్ల పనులు పూర్తి

- మంత్రి పార్థసారథి వెల్లడి
- ఏలూరు జిల్లాలో రహదారి గుంతలు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం
- రూ.76 కోట్లతో పనులు ప్రారంభం
- రోడ్లు బాగుంటేనే అభివృద్ధి సాధ్యమన్న మంత్రి



ఏలూరు (చైతన్యరథం): సంక్రాంతి నాటికి రోడ్ల మరమ్మతులు పూర్తిచేసి గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బి రహదారులను గుంతలు లేకుండా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. శనివారం ఏలూరు జిల్లా దెందులూరు మండలం గోపన్నపాలెం వద్ద జంగారెడ్డిగూడెం-ఏలూరు రోడ్డుపై గుంతలు పూడ్చే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో కలిసి మంత్రి పార్థసారథి శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.600 కోట్ల పైగా నిధులు కేటాయించి ఆర్ అండ్ బి రహదారుల మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ పనులను సంక్రాంతి లోపు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏలూరు జిల్లాలో రూ. 76 కోట్లతో రహదారి గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అదే విధంగా మరో రూ.46 కోట్లతో 28 శాశ్వత పనులు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యమని, తద్వారా పరిశ్రమలు కూడా వస్తాయని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం రోడ్ల మరమ్మతులను పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రస్తుత రోడ్లు ఈ దుస్థితికి రావడానికి గత పాలకులే కారణమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. జనవరి తర్వాత ఎక్కడైనా గుంతలతో కూడిన రహదారి కనబడితే సంబంధిత ఇంజనీరుపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారని మంత్రి పార్థసారథి తెలిపారు. గత ప్రభుత్వం బాధ్యతారాహిత్య పాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అధోగతి పాలు చేసిందన్నారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితి గడ్డుగా ఉన్నప్పటికీ పరిపాలనపై అపార అనుభవం గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం తిరిగి అన్ని రంగాల్లో పురోగతి సాధించే దిశగా అడుగులు పడుతున్నా యన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయం కూడా అందుతోందన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించి యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను రు 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచడమే కాకుండా మూడు నెలల బకాయిలను కూడా చెల్లించామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులకు సంబంధించి గత టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 2019 వరకు 70 శాతం పనులు పూర్తి చేయగా, గత వైసీపీ ప్రభుత్వం మిగిలిన పనుల్లో కనీసం ఐదు శాతం కూడా వేయలేని దద్దమ్మ ప్రభుత్వంగా నిరూపించుకుందని మంత్రి విమర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తిచేసి రైతులకు బంగారు భవిష్యత్తు కోసం తమ ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటోందన్నారు. అంతేకాకుండా చింతలపూడి ప్రాజెక్టుకు గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాలుగువేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే గత వైసీపీ ప్రభుత్వం కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా మూలన పడేసిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రాష్ట్రంలో 5 అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుల్లో చింతలపూడి ప్రాజెక్టును చేర్చిందన్నారు. చింతలపూడి ప్రాజెక్టును కూడా పూర్తిచేసి జిల్లా ప్రజల కలను నిజం చేస్తామన్నారు. స్థానిక శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ తెలిపిన విధంగా నిరుపయోగంగా ఉన్న అటవీ భూములను జీడి, ఇతర పంటల సాగుకు ఉపయోగించుకునే అంశాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళతామన్నారు.

**రోడ్ల అభివృద్ధికి చర్యలు: ఎమ్మెల్యే చింతమనేని**

ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గానికి ఏలూరు-జంగారెడ్డిగూడెం రోడ్డు గుండెకాయ వంటిదని, అటువంటి రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గోపన్నపాలెం వద్ద ఈ రహదారిని విస్తరించి, అభివృద్ధి పరుస్తామన్నారు. దెందులూరు-పంగిడిగూడెం, కొత్తూరు-పెరికీడు రోడ్లను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. గోపన్నపాలెం-రామసింగవరం రోడ్డు అభివృద్ధికి త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో 20 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల పనులు చేపడుతున్నామని చెప్పారు. అయితే ఈ రోడ్లకు సమాంతరంగా డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టేందుకు అవకాశం కల్పించాలని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల దృష్టికి తీసుకువెళ్లాలని మంత్రి కొలుసు పార్థసారథిని కోరారు. రామసింగవరం వద్ద ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చెందిన భూమి 1500 ఎకరాలు నిరుపయోగంగా ఉందని, ఈ భూమిలో డ్వాక్రా మహిళలకు అర ఎకరం చొప్పున లీజు విధానంపై అందించి జీడీ మొక్కలు, ఇతర ఉద్యానవన పంటలు సాగుచేసేందుకు అను మతించేందుకు చర్యలు తీసుకుని, దీనికి ఒక ప్రాజెక్టుగా చేపట్టాలని సూచిం చారు. గతంలో నిర్మించిన పశువుల షెడ్ల పనులకు సంబంధించి విజిలెన్సు తనిఖీ జరిపించి, సక్రమమని తేలినవాటికి బిల్లులు చెల్లించాలని కోరారు.

## మూడేళ్ల బాలిక హత్యాచార ఘటనపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి

- నేడు బాధిత బాలిక కుటుంబానికి పరామర్శ
- రూ. 10లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కు అందించనున్న మంత్రి



అమరావతి (చైతన్యరథం): తిరుపతి జిల్లా వడమాలపేట మండలం ఏఎం పేట ఎస్టీ కాలనీలో మూడేళ్ల బాలికపై అత్యాచారం, హత్య ఘటనపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అభంశుభం తెలియని చిన్నారికి చాక్లెట్లు ఆశ చూపి దారుణానికి పాల్పడడం హేయమన్నారు. ఘటనకు పాల్పడిన నిందితుడ్ని కొన్ని గంటల వ్యవధిలోనే అరెస్టు చేయడం పోలీసుల పనితీరుకు నిదర్శనం అన్నారు. మృతి చెందిన బాలిక కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ సంఘటనపై సత్వరమే విచారణ జరిపి నిందితులకి శిక్ష పడేలా చేస్తామని భరోసా ఇచ్చారు. అత్యాచారం, హత్యకు గురైన చిన్నారి కుటుంబాన్ని హోంమంత్రి అనిత ఆదివారం పరామర్శించనున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్‌ను స్వయంగా అందజేయనున్నారు.

## లోకేష్ ఆధ్వర్యంలో ఏపీకి వరదలా పెట్టుబడులు

- రాష్ట్రానికి క్యూ కడుతున్న పారిశ్రామిక వేత్తలు
- ఓర్వలేకే వైసీపీ బురద నేతలు విమర్శలు చేస్తున్నారు
- ఐదేళ్లూ ఉన్న పరిశ్రమలనే తరిమికొట్టిన నీచులు వాళ్లు
- నిరుద్యోగ రహిత ఆంధ్రప్రదేశే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు దూండి రాకేష్



మంగళగిరి(చైతన్యరథం): పరిశ్రమలు తీసుకురాలేక దొంగ ఎంవోయూలు చేసుకుని.. ఉన్న పరిశ్రమలను కూడా తరిమికొట్టి గత ఐదేళ్లూ నిరుద్యోగులకు ఉద్యో గాలు కల్పించకుండా వైసీపీ ప్రభుత్వం మోసగించిందని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు దూండి రాకేష్ ధ్వజమెత్తారు. నేడు మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు వరదలా తరలివస్తుండటంతో చూసి ఈర్ష్యతో ఓర్వలేక బురద చల్లేందుకు యత్నిస్తున్నారని వారిని నిరుద్యోగులే నిలదీసి తరమికొట్టాలని పిలుపునిచ్చారు. టీడీపీ కేంద్ర కార్యాల యంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోకేష్ ఆధ్వర్యంలో ఏపీలో పెట్టు బడులు పెట్టడానికి వివిధ దేశాల నుంచి పారిశ్రామిక వేత్తలు క్యూ కడుతున్నారని తెలిపారు. గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు ఒక్క పారిశ్రామికవేత్త కూడా ముందుకు రాలేదు..జగన్ టీమ్ దోచుకోవ డం దాచుకోవడం తప్ప రాష్ట్రంలో యువత భవిష్యత్ గురించి ఆలోచన చేయలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా నిరు ద్యోగుల కోసం మెగా డీఎస్సీకి శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం ఆపిన కాని స్టేబుల్ ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తున్నామని వివరించారు. అమరావతితో పాటు విశాఖలో కూడా ఐటీ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఐటీ ఉద్యో గాలు చేయాలంటే పక్క రాష్ట్రాలు, విదేశాలకు వెళ్లే పనిలేదని స్వరా ష్ట్రంలో తల్లిదండ్రులకు దగ్గరగా ఉండి ఉద్యోగాలు చేసుకోవచ్చని తెలిపారు. జగన్‌రెడ్డి ఏ దేశం, ఏ రాష్ట్రానికి వెళ్లి ఒక్క రూపాయి పెట్టుబడి తెచ్చింది లేదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో గతంలో మేము అభివృద్ధి చేస్తే జగన్‌రెడ్డి అవార్డులు తీసుకున్నాడు.. ఈరోజు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీని అగ్ర స్థానంలో ఉంచడానికి ఎన్డీయే ప్రభుత్వం చంద్రబాబు పాలనలో ఘనంగా ముందుకు వెళుతోందన్నారు. అనేక ఉద్యోగాల కల్పనకు కొత్త కొత్త కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయి.. భవిష్యత్ తరాల భవిష్యత్ కోసం ఏపీ సిద్ధం అవుతోంది. నారాలోకేష్ అమెరికా పర్యటనకు వెళితే గ్రీన్ కార్పెట్‌తో ఎన్నో కంపెనీలు స్వాగతం పలుకు తున్నాయన్నారు. పెద్ద పెద్ద కంపెనీలు వేల కోట్లతో మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడా నికి రాబోతున్నాయని, ఇది చాలా ఆనందకరమైన విషయమ న్నారు. వైసీపీ నేతల్లా విశాఖలో దొంగ ఎంవోయూలు చేసుకున్నట్లు మేము చేయడం లేదని వ్యాఖ్యా నించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిరోజూ పారిశ్రామికవేత్తలు చంద్రబా బును కలుస్తున్నారు.. లక్షల ఉద్యోగాలు కల్పించబోతున్నామని తెలిపారు. లోకేష్, చంద్రబాబు, ఎన్డీయే కూటమి వైపు మీరు వేలెత్తి చూపిస్తే మిగిలిన నాలుగు వేళ్లు మీ వైపే చూపిస్తాయి.. మీ గత చరిత్ర ఎంత నీచమో మీరు గుర్తు చేసుకోవాలని హిత వుపలికారు. యువత భవిష్యత్ కోసం కూటమి నేతలు శ్రమిస్తుంటే దిగజారి మాట్లాడటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో ఏ ఒక్క పరిశ్రమను కూడా వైసీపీ నేతలు ఎందుకు తీసుకురాలేకపోయారో నిరుద్యోగులు ఆ పార్టీ నేతలను నిల దీయాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ రహిత ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# తాపీమేస్త్రీలను మోసం చేసిన వల్లభనేని అనుచరులు

- తప్పుడు డాక్యుమెంట్లతో పిన్నెల్లి అనుచరుల భూ కబ్జా
- టీడీపీ సానుభూతిపరుల పింఛన్లు, రేషన్‌కార్డుల తొలగింపు
- ప్రజావినతుల కార్యక్రమంలో అర్జీదారుల నుంచి ఫిర్యాదులు



మంగళగిరి (చైతన్యరథం): తమ చేత పనిచేయించుకుని డబ్బులు ఇవ్వకుండా వల్లభనేని వంశీ అనుచరులు గుర్రం నాని, వేణు మోసం చేశారని గన్నవరానికి చెందిన పలువురు తాపీమేస్త్రీలు టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజా వినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్సీ అశోక్‌బాబులను కలిసి వినతిపత్రం ఇచ్చి రావాల్సిన డబ్బులు ఇప్పించాలని అభ్యర్థించారు.

- పిన్నెల్లి ముఖ్య అనుచరుడు కర్నాటి శేషయ్య అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని తప్పుడు డాక్యుమెంట్లతో స్థలాలను కబ్జా చేశాడని.. ఆ తప్పుడు పత్రాలను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని పల్నాడు జిల్లా దుర్గి మండలం దారివేముల ధర్మవరం గ్రామానికి చెందిన కర్నాటి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశాడు.
- పిన్నెల్లి అనుచరులు పుట్లూరి మల్లారెడ్డి, కొల్లి సాంబిరెడ్డి దొంగ రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి జేసీబీతో తమ స్థలంలో ఉన్న నిర్మాణాలను ధ్వంసం చేసి వద్దెరు లమైన తమను వచ్చి భూతులతో తిడుతూ చంపేస్తామని బెదిరించారని మాచర్లకు చెందిన మంజుల వెంకటేష్ ఫిర్యాదు చేశాడు. వారితో తమకు ప్రాణ హాని ఉందని వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.
- తన బంధువులు టీడీపీలో తిరుగుతున్నారని తన రేషన్‌కార్డు, పింఛన్‌ను వైసీపీ నేతలు తొలగించారని విజయవాడ అశోక్‌నగర్‌కు చెందిన కె.నిర్మలమ్మ(90) ఫిర్యాదు చేసింది. తనకు రేషన్‌కార్డు, పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని విన్న వించుకుంది.
- గత ప్రభుత్వంలో టీడీపీ సానుభూతిపరుల పింఛన్‌ను ఏలూరులో కుట్ర పూరి తంగా తొలగించారని..తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలని ఏలూరుకు చెందిన రెడ్డి రాంబాబు కోరారు.
- తనకు పిత్రార్జితంగా వచ్చిన భూమిని వైసీపీ నేతలు కబ్జా చేశారని చదుం మండలం బురగమంద గ్రామ పంచాయతీ గంటవారిపల్లికి చెందిన గంట విజయ్ కుమార్ ఫిర్యాదు చేశాడు. రెండుసార్లు కలెక్టర్ల వద్దకు వెళ్లినా పట్టించుకోలేదని..తమ భూమిని వైసీపీ నేతల కబ్జా నుంచి విడిపించి న్యాయం చేయాలని విన్నవిం చుకున్నాడు.












## ఎర్రన్నాయుడికి ఘన నివాళి

అమరావతి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఎర్రన్నా యుడు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, దారపనేని నరేంద్ర, హసన్‌బాషా తదితరులు పాల్గొన్నారు. శాసనసభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా, శాసనసభ చీఫ్ విప్‌గా రాష్ట్రానికి ఎర్రన్నాయుడు చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. పార్టీకి విధేయుడిగా ఉంటూ ఉత్తరాంధ్రలో టీడీపీ బలోపేతానికి చేసిన కృషిని కొనియాడారు.



తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రను మాగుంట లేఔట్ లోని వారి నివాసంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాలాజీని బీద రవిచంద్ర - జ్యోతి దంపతులు సన్మానించారు.

# బాధితురాలు కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం



- ప్రశాంతమైన మొక్కల వాతావరణంలో ఇలాంటి ఘటన జరగడం బాధాకరం
- దోషులు ఎంతటి వారైనా కఠిన శిక్షలు అమలు చేస్తాం
- మహిళల సంరక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది
- బాధితురాలి కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్న ఎమ్మెల్యే గోరంట్ల...

కడియం (చైతన్యరథం): ప్రశాంతమైన మొక్కల వాతావరణంలో ఇలాంటి దుర్మార్గపు ఘటన జరగడం బాధాకరమని రూరల్ శాసనసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. కడియం మండలం బుర్రిలంక గ్రామంలో సామూహిక అత్యాచారానికి గురై మృతి చెందిన రౌతు కస్తూరి (43) కుటుంబాన్ని కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే గోరంట్ల పరామర్శించారు. అనంతరం నిర్వహించిన పత్రికా సమావేశం నందు ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ దోషులు ఎంతటి వారైనా కఠిన శిక్షలు అమలు చేస్తామని, మహిళల సంరక్షణకు కోటమి ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని గోరంట్ల స్పష్టం చేశారు. పచ్చని నర్సరీ వాతావరణంలో ఈ ఘటన దురదృష్టకరమని, ప్రశాంత వాతావరణ నికి ప్రతీకగా నిలిచిన కడియపులంకలో దాడికి పాల్పడిన మానవ మృగాలను కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. ఘటన జరిగిన తీరు అందుకు పోలీసులు వెంటనే స్పందించడం, నిర్ణీత సమయంలో కేసును చేదించి దోషులను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టిన డిఎస్పి, సీఐ, పోలీసు యంత్రాంగాన్ని అభినందించారు. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను, బురద జల్లుడు తత్వాన్ని, తేటతెల్లం చేస్తుందని విమర్శించారు. మృతురాలికి దివ్యాంగురాలు అయిన కుమార్తెకు తక్షణమే పింఛను మంజూరు చేసేందుకు పత్రాలను సిద్ధం చేయాలని మరియు బాధిత కుటుంబానికి రెండు సెంట్లు స్థలాన్ని కేటాయించేందుకు స్థల సేకరణ చేయాలని ఎమ్మార్వో పోసి బాబు, ఎండిఓ రమేష్ లకు ఆదేశాలు జారీ చేశారు. మృతురాలి కుమారుడు డిగ్రీ పూర్తి అయిన వెంటనే ప్రభుత్వం తరఫున మంచి ఉద్యోగం అందించేందుకు కృషి చేస్తానని, ఆర్థికంగా నష్టపోయిన బాధిత మహిళ కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబు గారితో మాట్లాడి సీఎం సహాయనిధి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. తక్షణ సాయంగా పదివేల రూపాయలు గోరంట్ల బాధ్యత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, మార్గాని సత్యనారాయణ, పంతం గణపతి, గట్టి సుబ్బారావు, బోడపాటి గోపి, గట్టి నరసయ్య, ముద్రగడ జెమ్మి, బొరుసు వెంకటేశ్వరరావు, ఆదిమూలం సాయిబాబా, ముమ్మిడి నాగేశ్వరరావు, కలిదిండి గోవిందు, ఎమ్మార్వో పోసి బాబు, ఎంపీడీవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు లేని రోడ్లు సాధనగా కూటమి ప్రభుత్వం ముందడుగు

**- వనమాడి కొండబాబు వెల్లడి**



కాకినాడ (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు సాధనగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం కాకినాడ జగన్నాథపురం అన్నమ్మ గాటీ సెంటర్లో మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ, గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని కాకినాడ అర్బన్ నియోజకవర్గంలో ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాలనలో రోడ్ల నిర్మాణం, మరమ్మతుల గురించి పట్టించుకోక పోవడంతో రాళ్లు తేలి, గుంతలు ఏర్పడడంతో, రాకపోకలకు వాహన చోదకులు తీవ్ర అవస్థలు పడడం జరిగిందని, 2019 కు ముందు అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైన రహదారులనూ కూడా వైసిపి ప్రభుత్వం విస్మరించిందని, మరమ్మతులకు ప్రతిపాదనలు పంపిన నిధులను విడుదల చేయకుండా పాలన సాగించిందని, నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే R&B, పంచాయతీరాజ్ శాఖ రోడ్ల మరమ్మతులకు తొలి విడతగా వంద రోడ్లు మరమ్మతుల పనులకు 826 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు సాయిబాబా రెడ్డి, కూటమి నాయకులు మల్లిపూడి వీరు, పాలిక నాని, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, మేడిశెట్టి చిన్ని, పెదపూడి కుమార్, కొక్కలగడ్డ గంగాధర్, కోపనాతి నాగకుమారి, పిల్లి శివకుమార్, సంఘాని నాగూర్, పాలెపు నాగరాజు, పాలిక సూర్య, కంది కృప, పెదపూడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**రోడ్ల మరమ్మత్తులకు శంకుస్థాపన చేసిన బూర్ల రామాంజనేయులు**



ప్రత్తిపాడు (చైతన్యరథం) : ఎన్నికల హామీల్లో ప్రధాన హామీ అయిన రోడ్ల మరమ్మత్తులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన విధంగా రోడ్లు భవనాల శాఖ రోడ్ల మరమ్మత్తులకు మంజూరు చేసిన నిధులలో శనివారం నియోజకవర్గంలోని పెదనందిపాడు మండల కేంద్రంలో బూర్ల రామాంజనేయులు శంకుస్థాపన చేశారు. అనంతరం కాకుమాను మండలంలో కాకుమాను గ్రామం రేటూరు గ్రామంలో శంకు స్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ... ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసి మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వంకు నారా చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క రోడ్డు కూడా మరమ్మత్తుకు నోచుకోలేదని అందువల్లనే రాష్ట్రవ్యాప్తంగా ఈ దుస్థితి పట్టిందన్నారు. నేటి నుంచి రాష్ట్రంలో రోడ్ల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని అని తెలిపారు.



# మిషన్ పాట్ హెూల్ ఫ్రీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

ప్రకాశం జిల్లా (చైతన్యరథం): కొమరోలు మండలం, రాజుపాలెం ద్వారకచర్ల గ్రామాల మధ్య దెబ్బతిన్న ఆర్ అండ్ బీ రోడ్డుకు మరమ్మతులు నిర్వహించేందుకు "మిషన్ పాట్ హెూల్ ఫ్రీ" కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేసే కార్యక్రమానికి, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు నిర్వహించేందుకు రూ.3 కోట్ల 14 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి, రోడ్లపై తట్ట మట్టి పోసి, ఒక గుంటను కూడా పూడ్చలేదని ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. దెబ్బతిన్న రోడ్లపై ప్రయాణించేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎన్డీయే ప్రభుత్వం రోడ్ల మరమ్మతులకు శ్రీకారం చుట్టిందన్నారు.

# గుంతలు రహిత ఏపీగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- రూ.30 లక్షల పనులకు శంకుస్థాపన చేసినమంత్రి వాసంశెట్టి శుభాష్**



రామచంద్రపురం (చైతన్యరథం): గుంతలు రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ తెలిపారు. శనివారం ఆయన కే.గంగవరం గ్రామంలో గుంతలు రహిత ఆంధ్ర ప్రదేశ్ వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని 30 లక్షల రూపాయల నిధులతో కేఎస్ఎఫ్ రోడ్ 32 కిమి నుంచి 34 కి మీ మధ్య గల రోడ్డులో గుంతలు పూడ్చే కార్యక్రమానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణం గా రాష్ట్రం లో ఎక్కడ చూసినా రోడ్లు గుంతలమయంగా తయారయ్యాయన్నారు. రామచంద్రపురం నియోజక వర్గంలో 6 కోట్ల 55 లక్షల రూపాయల నిధులతో 21 రోడ్లను గుంతలు లేకుండా పూడ్చడానికి, ఒక లేయర్ తారు వేయడానికి నిర్ణయించి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.త్వరలో టెండర్లు పిలిచి నెల రోజుల్లో పనులన్నీ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీ ఈ టి వి సూర్యనారాయణ, జే ఈ వి వెంకట రమణ,కే గంగవరం తహసిల్దార్ మృత్యుంజ్యరాజ్ ,ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు లేని రోడ్లు కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**

కావలి (చైతన్యరథం): గుంతలు లేని రోడ్లు కూటమి ప్రభుత్వ లక్ష్యమని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన గుంతల రహిత ఏపీ కార్యక్రమంలో భాగంగా శనివారం కావలి మున్సిపాలిటీ పరిధిలోని బుడంగుంటలో రోడ్ల మరమ్మత్తుల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ప్రారంభించారు. వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముందుగా నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ దేవత అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు సేవ చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ విధ్వంసానికి చిరునామా కాగా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధికి చిరునామాగా ముందుకెళ్తోందన్నారు. ఐదేళ్లు అరాచకాలతో రాష్ట్రంలో విధ్వంసక పాలన నడిచిందన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి, సంక్షేమం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారని



తెలిపారు. గత ఐదేళ్లు రోడ్లను నిర్వీర్యం చేశారని, తట్టెడు మట్టి వేసి గుంటలు పూడ్చకపోవడం వలన అనేకమంది ప్రాణాలను బలిగొన్నారని తెలిపారు. అభివృద్ధి చేస్తారన్న నమ్మకంతో ప్రజలు సంకీర్ణ ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోడ్ల మరమ్మతులకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.826 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ సంబంధించి గ్రామాలను అనుసంధానం చేసే అంతర్గత రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేస్తామని, వర్షాకాలం పూర్తయిన తర్వాత పూర్తిస్థాయిలో రోడ్ల విస్తరణ జరుగుతుందని అన్నారు. నిన్నటి రోజున దీపావళి కానుకగా దీపం -2 పథకం క్రింద మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వడం జరిగిందని, నేడు గుంతలు రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం చేపట్టి గుంటలను పూడ్చటం జరుగుతుందని తెలిపారు. సోమశిల నుండి కావలి కాదు కొన్నిటిని విడుదల చేయడం జరిగిందని, అన్ని చెరువులు జల కలను సంతరించుకున్నాయని అన్నారు. నిర్భయంగా ప్రతి ఒక్కరూ పంటలు వేసుకోవచ్చని, ఆయకట్టులోని చిట్ట చివరి ఎకరా వరకు నీటిని అందించే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. కావలి నియోజకవర్గం లో భారీ పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, యువతకు భారీగా ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే గా గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజల ఋణం తీర్చుకుంటానని, కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాల గురుస్వామి, బొట్లగుంట శ్రీహరి నాయుడు, పులిమి విజయ్ భాస్కర్ రెడ్డి, పులిమి రామిరెడ్డి, టీడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు

### రోడ్ల మరమ్మత్తులను ప్రారంభించిన గొట్టిపాటి లక్ష్మీ



దర్శి (చైతన్యరథం): అస్తవ్యస్తంగా నరకాన్ని తలపిస్తున్న రహదారులకు కూటమి ప్రభుత్వం మరమ్మత్తులకు శ్రీకారం చుట్టి చక్కటి ప్రయాణానికి బాటలు వేస్తుందని, అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్అండ్‌బి రహదారుల మరమ్మత్తుల కార్యక్రమంలో భాగంగా శనివారం దర్శి పట్టణంలోని గడియార స్థంభం నుండి అద్దంకి వెళ్లే రహదారులకు మరమ్మత్తులు కార్యక్రమాన్ని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ... గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో రోడ్లను నిర్లక్ష్యం చేశారని, లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి సంక్షేమం పేరుతో దోచుకొని రాష్ట్రాన్ని దివాలా తీయించారని ఆమె మండిపడ్డారు. రోడ్లన్నీ గుంతల మయమైన తట్ట మట్టి కూడా పోసిన పరిస్థితులు లేవని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నాడు టీడీపీ, జనసేన పార్టీలు అనేక పోరాటాలు చేయడంతో కొంత వరకు రోడ్లకు మరమ్మత్తులు చేపట్టిన ప్రభుత్వం.. అనంతరం వాటిని గాలికొదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆర్థిక సంక్షోభాన్ని అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ప్రజలకు అందిస్తూ ప్రజాపాలన చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే పల్లె ప్రగతికి గ్రామాలలో సిమెంట్ రోడ్లు, డ్రైన్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆర్అండ్బి రహదారులలో గుంతలు పూడ్చే కార్యక్రమంలో భాగంగా దాదాపు 800 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. దర్శి ప్రాంతంలో కూడా ప్రధాన రహదారుల్లో గుంతలు పూడ్చే కార్యక్రమానికి మనం శ్రీకారం చుట్టామని, మనది అభివృద్ధి ప్రభుత్వం, ప్రజల అవసరాలు తీర్చడమే మన ప్రభుత్వ లక్ష్యం అని ఆమె వ్యాఖ్యానించారు. కులాలు, మతాలు, వర్గాలు రాజకీయాల కతీతంగా దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చి ప్రజలకు మంచి పాలన అందిస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ ముందుకు వెళుతుంది. ఒకటవ తారీఖున పెన్షన్ల పంపిణీ, బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, రాజధాని అమరావతి పునర్నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కసరత్తు, దీపం -2 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, సంక్రాంతికి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, ఇలా ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజలను అభివృద్ధి, సంక్షేమం వైపు నడిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడిన మహా నాయకుడు కింజారపు ఎర్రంనాయుడు

### - టీడీపీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



గొల్లపూడి (చైతన్యరథం): ఓ సామాన్య కుటుంబంలో జన్మించి.. బడుగు బలహీన వర్గాలకు ఎన్టీఆర్ ఇచ్చిన రాజకీయ అవకాశాన్ని ఎర్రన్నాయుడు వినియోగించుకుని ప్రజాసేవ చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. శనివారం గొల్లపూడి కార్యాలయంలో స్థానిక నేతలతో కలిసి ఎర్రం నాయుడు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ, మరణించే వరకు ఆయన ప్రజల కోసమే పనిచేశార ని, కేంద్రమంత్రిగా కేవలం 18 మాసాలు మాత్రమే పనిచేసినా.. ఢిల్లీ స్థాయిలో ప్రముఖులతో సత్సంబంధాలుండేవి అన్నారు. ఇప్పటికీ పెద్ద కార్యక్రమాల్లో ఎర్రన్న లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందనీ, మూడు దశాబ్దాల పాటు గెలుపోటములతో సంబంధం లేకుండా రాజకీయాల్లో రాణించారు అని గుర్తు చేశారు. మారుమూల నిమ్మాడ నుంచి తన ప్రయాణం ప్రారంభించి రాష్ట్ర, జాతీయ రాజకీ యాల్లో తనదైన ముద్రవేశారని గుర్తు చేసారు. తొలిసారిగా హరిశ్చం ద్రపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా వరుసగా గెలుపొందుతూ వచ్చారనీ. ప్రభుత్వ చీఫ్‌విప్‌గా, నాలుగుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, రైల్వే, అగ్రికల్చర్ స్టాండింగ్ కమిటీలకు చైర్మన్‌గా, లోక్‌సభ ప్యానెల్ స్పీకర్‌గా, పార్లమెంట్ హౌస్‌లో ఫుడ్ కమిటీ ప్రతినిధిగా పదవులు చేపట్టారన్నారు. అటు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారాన్నారు. పొలిట్‌బ్యూరో సభ్యుడితో పాటు పార్టీ పార్ల మెంటరీ నేతగా అరుదైన గౌరవం దక్కించుకున్నారన్నారు. రాజకీయ అరంగేట్రం నుంచి చనిపోయే వరకూ టీడీపీలోనే కొనసాగారని, రాజకీయాలకు అతీతంగా వ్యవహరించే నాయకుడిగా ఎర్రన్నకు పేరుందన్నారు. అన్ని రాజకీయపక్షాల్లో ఆయనకు స్నేహితులు, సన్నిహితులు ఉన్నారు, ప్రజలతో మమేకం కావడంతో ముందంజలో ఉండేవారు అని ఈ సందర్భంగా ఆయనను గుర్తు చేసుకున్నారు.

# ఏపీ రోడ్లకు మహర్దశ : డేగల ప్రభాకర్



గుంటూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో ఏపీ రోడ్లకు మహర్దశ కలిగిందని తెలుగుదేశంపార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. శనివారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ... జగన్ పాలనలో మ్యాప్‌ని చూసి కాకుండా గుంతల రోడ్లను చూసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గుర్తించే స్థాయికి జగన్ దిగజార్చారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ అకృత్యాల కారణంగా ఈ రోజు రోడ్లు గుంతలు పూడ్చుకునే స్థాయికి దిగజారాల్సి వచ్చిందన్నారు. గత ఐదేళ్ల పాలనలో అధ్వాన రోడ్లతో ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలవడం, వాహన మరమ్మతులకు జేబులు గుల్లవడం చూశామని అన్నారు. సాక్షి ప్రకటనలకు ఖర్చుపెట్టిన రూ.300 కోట్లు కూడా కనీసం రోడ్లకు జగన్ ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని ఆరోపించారు. గత వైసీపీ పాలనలో వర్షం వస్తే రోడ్లు స్విమ్మింగ్ పూల్‌ను తలపించే విధంగా ఉన్నాయన్నారు.రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జగన్ ఖజానాను ఖాళీ చేస్తే, కూటమి ప్రభుత్వం పట్టాలు తప్పిన ఆర్థిక వ్యవస్థను పట్టాలెక్కించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు.

# పేదలకు వరంగా మారిన ముఖ్యమంత్రి సహాయనిధి

### - ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వెల్లడి



జగ్గయ్యపేట (చైతన్యరథం): జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలంలో వివిధ గ్రామాల నుండి సీఎం సహాయ నిధికి సాయం కోసం దరఖాస్తూ చేసుకున్న వారికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానికులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ... ప్రజలు అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని అన్నారు. ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలను సీఎం సహాయ నిధి ఆపద్బాంధవునిగా ఆదుకుంటుందని, మానవత దృక్పథంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి చెల్లికి సున్నం పెట్టిన జగన్ రెడ్డి

### - మండిపడ్డ టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షుడు ఎం. దారునాయక్



అమరావతి (చైతన్యరథం): తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని వేల కోట్లు దోచేసిన జగన్... అబద్దాలే పెట్టుబడిగా మాయ మాటలతో ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన జగన్.. ముఖ్యమంత్రిగా అంతు లేని అవినీతికి పాల్పడి లక్షల కోట్లు పోగేసు కున్నా... తనలోని ధన దాహం ఏమాత్రం చల్లారలే దని దీంతో సొంత తల్లికి, చెల్లికి ఆస్తులు ఇవ్వకుండా వారికి సున్నం పెట్టాడాని టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షుడు ఎం. దారునాయక్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి తల్లంటే ఏమాత్రం కనికరం లేకుండా పోయిందని, తోబుట్టువు రక్త సంబంధాన్ని కూడా తృణప్రాయంగా భావించి డబ్బే ప్రధానంగా జగన్ మారిపోయాడని అన్నారు. సొంత తల్లి, చెల్లిపై కంపెనీ లా ట్రిబ్యునల్ నందు కేసు వేయడం అత్యంత దుర్మార్గమన్నారు. ఏ మనవమాత్రుడు సమర్థించలేని ఘోరమైన తప్పిదానికి జగన్ పాల్పడ్డారని, తాను అధికారంలోకి రావడం కోసం తల్లిని,చెల్లిని రాజకీయంగా వాడుకుని వదిలేశాడని మండిపడ్డారు. సమాజంలో మానవ సంబంధాలు,కుటుంబ సంబంధాలు, అభిమానాలు విలువ తెలిసిన ఎవరైనా ఇలాంటి నీతి బాహ్యమైన పనులు చేయరని ఇందుకు తగిన శిక్షను అనుభ వించక తప్పదని దారునాయక్ హెచ్చరించారు. ఆడబిడ్డ కన్నీరు ఇంటికి మంచిది కాదని ఇప్పటికైనా జగన్ తెలివి తెచ్చుకుని తల్లికి చెల్లికి రావాల్సిన న్యాయ సమ్మతమైన ఆస్తులు సవ్యంగా పంచాలని ధారునాయక్ హితవు పలికారు.

# మహాశక్తి - దీపం పథకం ద్వారా లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ల పంపిణీ



పొన్నూరు (చైతన్యరథం): ఎన్డీయే కూటమి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన మహాశక్తి - దీపం 2.0 పథకాన్ని శనివారం పొన్నూరు పట్టణంలోని ఇటికంపాడు రోడ్‌లో గల ఈద్గా దగ్గర లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉచిత గ్యాస్ పథకానికి శ్రీకారం చుట్టారు. తెల్ల రేషన్ కార్డు ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి ఉచిత గ్యాస్ అందించటం జరుగుతుందని, పథకాలు లేదా ఇతర పనుల కోసం ఎవరికి డబ్బులు ఇవ్వొద్దని, ఎవరైనా అడిగితే నేరుగా నాకే ఫిర్యాదు చేయండని పిలుపునిచ్చారు. ప్రజలు మార్పు కోరుకుంటూ అధికారాన్ని ఇచ్చారని, ఆ దిశగానే తాము పనిచేస్తున్నామని, పొన్నూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను సేకరించే విధానం అమలు చేస్తామన్నారు. గత ఐదేళ్లలో మున్సిపాలిటీ పరిధిలో అందినకాడికి వారు దోచుకున్నారని, పట్టణంలో మెరుగైన విధానాలు మంచినీటిని అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. గతంలో అమృత్-2 కింద 17 కోట్లు నిధులు వచ్చిన వాటికి టెండర్లు పిలవకుండా అటక ఎక్కించారని, ఆ నిధులతో పట్టణంలో ప్రతి ఇంటికి మంచినీరు అందించే విధంగా ప్రణాళికలు తయారు చేయటానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. త్వరలో ఐదు కోట్లతో వివిధ వార్డులో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, తహసిల్దార్ జియావుల్ హక్, తెలుగుదేశం పార్టీ నాయకులు పఠాన్ అహ్మద్ ఖాన్, జాగర్లమూడి సుధీర్ బాబు, బండ్లమూడి బాబురావు, మాదాల వెంకటేశ్వరరావు, బుర్రు రామారావు, పఠాన్ ఫిరోజ్ ఖాన్, షేక్ బాజీ సాహెబ్, ఆకుల సాంబశివరావు, సిలార్ భాష, మహమ్మద్ గౌస్, ఎండి రహమతుల్లా, అలపర్తి చంద్రమోహన్, తానికొండ లక్ష్మీనారాయణ, షేక్ జానీ బేగ్, ఎరసాని శ్రీరామ్మూర్తి, తోట ప్రసాదు ఎద్దు సోంబాబు, దేశం శెట్టి సూర్య, గోవాడ వెంకట కృష్ణారావు, గాలిబ్ ఖాన్, అప్పారావు, వాసంతి, డొక్కు రమాదేవి మరియు మాజీ కౌన్సిలర్లు ఇతర ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పథకాల కోసం ఎవరికి డబ్బులు ఇవ్వొద్దు

### - ధూళిపాళ్ళ నరేంద్రకుమార్